RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 17 డిసెంబర్ 2024 | వెల : 4/-

# మోదం... ఖేదం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది
- ప్రజల మన్ననలు పొందింది
- అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది
- తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది
- ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. ఈ ఏడాది కాలంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం.. ప్రజల మన్ననలు పొందింది. అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది. ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పులను చూపుతూ చాలా హామీలను ఇంకా పెండింగ్‌లో పెట్టింది. కొన్నింటిని సమయానుకూలంగా అమలు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డిసెంబర్ 1న ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు పేరుతో - మిగతా3లో



## సంక్రాంతి పండుగ నుంచి
# కొత్త రేషన్ కార్డులు

- మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన
- రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది
- అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తాం
- త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుంది

హైదరాబాద్

కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు కార్డులు జారీ - మిగతా3లో



## నేడే లోక్‌సభకు
## జమిలి ఎన్నికల బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్
- బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులు అందజేత
- డిసెంబర్ 20తో ముగియనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు
- 'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందే
- జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది.


# వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు

- ప్రభుత్వంపై ప్రవిలేజ్ మోషన్ ఇచ్చిన విపక్షం
- అటు మండలిలోనూ సేమ్ సీన్
- ఆర్బీఐ నివేదికను చూపిస్తున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9న ప్రారంభమయ్యాయి. ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన ప్రకటన చేసిన తర్వాత సమావేశాలు వాయిదా పడ్డాయి. ఇన్ని రోజుల వాయిదా తర్వాత ఇవాళ పునఃప్రారంభమయ్యాయి. ప్రారంభమైన క్షణం నుంచే సభ హాట్ హాట్ మారిపోయింది. అధికార విపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇటు అసెంబ్లీ, అటు మండలిలో పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని అప్పులు ఆదాయాలపై ప్రభుత్వం తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేస్తోందని ఆరోపించిన బీఆర్ఎస్ ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అనుమతి కోరారు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం నోటీసు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో అప్పులపైన సభను, ప్రజలను తప్పుదోవ పట్టించిన ప్రభుత్వంపైన ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్‌బిఅర్ఐ నివేధికలో తెలంగాణ అప్పులు కేవలం 3.89 లక్షల కోట్లు అని చెప్పిన ప్రభుత్వం మాత్రం - మిగతా3లో



## దేశంలో మురుగునీటిపై
## సంచలన నివేదిక

- త్వరలో పెను ముప్పు
- థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక
- వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చు
- దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్
- మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయి

# మీరు ఎన్ని రోజులు చెప్తే అన్ని రోజులు నిర్వహించాలా



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదు
- నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగింది
- కాంగ్రెస్ ఏడాది పాలనా కాలంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదు

హైదరాబాద్

ప్రతిపక్షాలు ప్రచారం చేసినట్లు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్– బెంగుళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారని మంత్రి వెల్లడించారు. హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగిందని, అందువల్లే ప్రజలు ఆందోళనకు గురయ్యారని మంత్రి చెప్పారు. ప్రస్తుతం హైడ్రా భయం ప్రజల్లో లేదని, ప్రతిపక్షాలు చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఇప్పుడు తేలిందని పొంగులేటి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు నిజాలు తెలుసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితబోధ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర అప్పులు రూ.7.20 లక్షల కోట్లు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. - మిగతా3లో



## శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్

- ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలి
- త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలి
- రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలి
- ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు.

# దేశంలో మురుగునీటిపై సంచలన నివేదిక



దేశంలో వ్యర్థ జలాల గురించి థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక కీలక విషయాలను ప్రకటించింది. దీని ప్రకారం దేశంలో వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చని సోమవారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అంతేకాదు దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్ చెప్పింది. మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయని వెల్లడించింది.

**మెట్రో నగరాల్లో**

దేశంలో వేగవంతమైన పట్టణీకరణ, జనాభా విస్తరణ, వాతావరణ మార్పుల కారణంగా నీటి కొరత సవాళ్లను ఎదుర్కొంటుందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (%జూజు%) డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అన్నారు. ఈ ఆందోళనలను పరిష్కరించి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మురుగునీటి పద్ధతులు ఒక ముఖ్యమైన భాగంగా ఉంటాయన్నారు నారాయణ్. మరోవైపు మెట్రో నగరాల్లో తాము వినియోగించే నీటిలో కనీసం 20 శాతం నీటిని రీక్లెయిమ్ చేసి వినియోగించుకోవాలని జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మంచినీటి కోసం నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించుకోవాలని సూచించింది.

**నీటి కొరత**

శుద్ధి చేసిన నీటిని దాని ఇతర వనరులను ఉపయోగించకుండా పారవేయడం ద్వారా మరికొంత మందికి ఆ నీరు కొరతగా మారుతుందని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ అన్నారు. కాబట్టి నీటిని వినియోగించే విషయంలో జాగ్రత్త అవసరమని మరోసారి గుర్తు చేశారు. ఇతర దేశాల్లో నీటి వినియోగాన్ని మీటర్ల ద్వారా లెక్కిస్తున్నట్లు గుర్తు చేశారు. దీంతోపాటు వర్షపు నీటిని స్టోరేజ్ చేసుకునే సౌకర్యం ఉంటే వినియోగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వినియోగించుకుంటే ఎక్కువకాలం వస్తుందని తెలిపారు.

**కామెంట్లు**

ఈ నీటి సమస్య దేశంలోని పలు ప్రాంతాల్లో అధికంగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం తక్కువగా ఉంది. అయితే ఈ నివేదిక వెలుగులోకి వచ్చిన తర్వాత అనేక మంది మళ్లీ నీటి కొరత వస్తుందా అని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొంత మంది మాత్రం ఈ విషయాన్ని ఎక్కువగా ప్రచారం చేయాలని కోరుతున్నారు. లేదంటే అనేక మంది విచ్చలవిడిగా నీటి వినియోగం చేసి, మరింత నీటి తీవ్రతకు కారణమయ్యేలా చేస్తారని అంటున్నారు. లేదంటే త్వరలో నీటికి మరింత డిమాండ్ పెరుగుతుందని చెబుతున్నారు.

# శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్



భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ఇవాళ ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలని, ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి పెట్టుబడి ఆధారిత వృద్ధి అవసరమని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఫిజికల్, డిజిటల్, ఎనర్జీ కనెక్టివిటీ అనేవి ఇరుదేశాల ఆర్థిక సంబంధాలకు మూల స్తంభాలుగా ఉండాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిసిటీ గ్రిడ్ కనెక్టివిటీ, మల్టీ ప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని, దీని ద్వారా శ్రీలంకకు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పారు. భారత్-శ్రీలంక దేశాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు రామేశ్వరం-తలైమానార్ మధ్య ఫెర్రీ సర్వీస్‌లను ప్రారంభించున్నట్లు మోదీ ప్రకటించారు. ఇరుదేశాల భద్రతా ప్రయోజనాలు పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయని, అందుకే రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలని తాము నిర్ణయించామని, ఇప్పటికే హైడ్రోగ్రఫీ సహకారం కోసం ఒప్పందం కూడా కుదిరిందని ఆయన తెలిపారు. ఇద్దరు దేశాధినేతల మధ్య మత్స్యకారుల సమస్యలు కూడా చర్చకు వచ్చాయి. మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన అంశంలో మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు. తమిళుల సమస్యలపైనా ఇరువురు నేతలు చర్చించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని భారత్ ఆశిస్తోందని మోదీ చెప్పారు. భారత్ ఇప్పటివరకు శ్రీలంకకు 5 బిలియన్ డాలర్ల విలువైన గ్రాంట్లు, క్రెడిట్ లైన్స్ ఇచ్చిందని ప్రధాని వెల్లడించారు. దిసనాయకే మాట్లాడుతూ.. శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇదే తన తొలి విదేశీ పర్యటనని, భారత్‌లో పర్యటించడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లను డిజటలైజ్ చేయడంలో భారత్ అద్భుతమైన విజయాన్ని సాధించిందని, శ్రీలంక కూడా ఇదే బాటలో నడుస్తోందని చెప్పారు. శ్రీలంకకు భారత్ మద్దతు ఉంటుందని మోదీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# షిండే పార్టీలో అసంతృప్తి గళం



**ముంబై :** మహారాష్ట్ర మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం పూర్తి అయింది. దీంతో మంత్రి పదవులు దక్కని ఎమ్మెల్యేలు కూడ 'మహా' అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే అధికార కూటమిలోని షిండే శివసేన పార్టీలో కీలక నాయకుడు నరేంద్ర భోండేర్ కూడా తనకు మంత్రి పదవి ఇవ్వలేదని పార్టీకి రాజీనామా చేశారు.మహారాష్ట్రలోని భండరా ? పావని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నరేంద్ర భోండేకర్ ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల్లో విదర్భ ప్రాంతానికి పార్టీ కోర్డినేటర్ గా పనిచేశారు. విదర్భలో మొత్తం 62 సీట్లు ఉన్నాయి. ఈ 62 సీట్లలో అధికార మహాయుతి కూటమికి 47 సీట్లు దక్కాయి. ఈ విజయంలో నరేంద్ర భోండేకర్ నాయకత్వమే కీలకమని పార్టీలో అందరికీ తెలుసు.ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించడంతో ఎమ్మెల్యే భోండేకర్‌కు మంత్రి పదవి ఇస్తామని హామీలిచ్చారు. కానీ మంత్రివర్గం కొలువు దీరాక చూస్తే.. ఆయనకు మొండిచెయ్యి మాత్రమే లభించింది. ఈ పరిణామాలతో ఆయన పలుమార్లు.. పార్టీ అధ్యక్షుడు ఏక్ నాథ్ షిండే, పార్టీ సీనియర్లు ఉదయ్ సామంత్, ఏక్ నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే లకు మెసేజ్‌లు చేశారని.. వారు ఏమాత్రం స్పందించకపోవడంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన భోండేకర్ షిండే శివసేనకు రాజీనామా చేయడంతో ఆయన వెంట కొందరు ఎమ్మెల్యేలు నడిచే అవకాశం ఉంది. దీంతో షిండే శివసేన బలం తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. భోండేకర్‌తో పాటు మహారాష్ట్రలో ప్రాంతీయ పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రామ్ దాస్ అథావలెకి కూడా మంత్రివర్గంలో చోటు లభించలేదు. అయితే ఆయన ఈ విషయాన్ని అమిత్ షా, నడ్డా దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. దేవేంద్ర ఫడ్నవీస్ తనకు మంత్రి పదవి హామీ ఇచ్చి మరిచారని అన్నారు.మహారాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వస్తే.. ఆదివారం మొత్తం 39 మంత్రులు రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేవారు. వీరిలో 19 మంతి భారతీయ జనతా పార్టీకి (బిజేపీ) చెందినవారు కాగా.. 11 మంది షిండే శివసేన పార్టీకి చెందినవారున్నారు. మహాయుతి కూటమిలోని మూడో పార్టీ శరద్ పవార్ ఎన్సీపీ ఎమ్మెల్యేలు 9 మందికి మంత్రి పదవులు దక్కాయి. ఈ 39 మందితో పాటు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఇద్దరు ఉపముఖ్య మంత్రులు అజిత్ పవార్, ఏక్ నాథ్ షిండేలతో కలిపి మొత్తం కేబినెట్ లో 42 మంది ఉన్నాయి.షిండే శివసేన పార్టీ నుంచి సీనియర్ నాయకులు ఉదయ్ సామంత్, శంభరాజ్ దేశాయి, దాదాజీ దగ్డూ భూసే, సంజయ్ రాథోడ్, గులాబ్ రావు పాటిల్, సంజయ్ షిర్సాత్ ఉన్నారు.ఎన్సీపికి చెందిన ఎమ్మెల్యే ఛగన్ భుజ్‌బల్ కూడా మంత్రి పదవి దక్కలేదని అసంతృప్తితో ఉన్నారు.

## 'అమిత్ షా నీకు చేతగాకుంటే చెప్పు'..

### కేంద్ర హోంమంత్రికి కేజ్రీవాల్ సవాల్



కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీని మేనేజ్ చేయడం నీకు చేతగాకపోతే ఆ విషయాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలని అన్నారు. నగరంలోని 1.25 కోట్ల సోదరీమణులు ఆ సంగతి చూసుకుంటారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని సమస్యలు అన్నింటినీ సరిచేస్తారని చెప్పారు. ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, అందులో ఒకటి కేజ్రీవాల్ ప్రభుత్వమైతే, ఇంకోటి కేంద్ర ప్రభుత్వమని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నగరంలో పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను భారీగా పెంచిందని ఆయన విమర్శించారు. వారు ద్రవ్యోల్బణాన్ని పెంచుతూ పోతుంటే.. తాము మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చూస్తున్నామని అన్నారు. ఇప్పుడు మీ ఖాతాల్లోకి రూ.2,100 వేస్తున్నామని, దాంతో బీజేపీ కేజ్రీవాల్ ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నాడని విమర్శిస్తోందని ఢిల్లీ మహిళలను ఉద్దేశించి కేజ్రీ అన్నారు. మహిళలు బాగుపడటం బీజేపీకి ఇష్టంలేదని ఆయన చెప్పారు. వాళ్లెప్పుడూ దూషణలు చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీకి ఎలాంటి అజెండా లేదని అన్నారు.

## చైనా పర్యటనకు అజిత్ ధోబాల్



**న్యూఢిల్లీ:** భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ప్రత్యేక ప్రతినిధుల చర్యల్లో పాల్గొనేందుకు త్వరలో చైనా వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. కీలక దౌత్య సంబంధిత విషయాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. సరిహద్దు ఘర్షణల నివారణ, పెట్రోలింగ్, బఫర్ జోన్‌లకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఇండో-చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ ఏర్పాట్లకు సంబంధించి గత అక్టోబర్‌లో న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చైనాలో ధోబాల్ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గాల్వాన్ లోయ ప్రతిష్టంభన తర్వాత ఇటీవల సరిహద్దు నుంచి భారత్, చైనాలు వెనక్కి తగ్గాయి. ఈ పరిణామానంతరం భారత్-చైనా సంబంధాలపై పార్లమెంటు ఉభయసభల్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ, చైనా చర్యల వల్ల 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పట్నించి ఇరుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. అయితే ఇటీవల నిరంతర దౌత్య చర్చల కారణంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పురోగతి కనిపించిందని చెప్పారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆయోదయోగ్యమైన పరిష్కారానికి చైనాతో చర్చలకు భారత్ కట్టుబడి ఉందన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాలకు భారత్ తొలి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. కేంద్ర రక్షణ మంత్రి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం గత నవంబర్‌లో చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌ను లావోస్‌లో కలుసుకున్నారు. సరిహద్దుల్లో ఉద్రికత్తలను నివారించేందుకు ఉభయ దేశాలు పరస్పర విశ్వాసం, నమ్మకంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించండి: టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ



**కోల్‌కతా:** ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా బాటను మరో పార్టీ అనుసరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం)పై వస్తున్న ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఖండించింది. ఈవీఎంలపై అనుమానం ఉన్నవారు వాటిని ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలని టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సవాల్ చేశారు. ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తే వ్యక్తుల వద్ద ఏమైనా సమాచారం ఉంటే ఎన్నికల కమిషన్ (ఈసీ)కు డెమో చూపించాలని అన్నారు. కాగా, ఈవీఎం ర్యాండమైజేషన్, నమూనా పోలింగ్, కౌంటింగ్ సమయాల్లో సిబ్బంది, పార్టీల ప్రతినిధులు సరిగా పని చేస్తే ఈ ఆరోపణల్లో వాస్తవం ఉందని తాను అనుకోవడం లేదని మమతా బెనర్జీ మేనల్లుడైన అభిషేక్ బెనర్జీ అన్నారు. 'ఇప్పటికీ ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా భావిస్తే, ఎన్నికల కమిషన్‌ను వారు కలవాలి. ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలి. కేవలం యాదృచ్ఛిక ప్రకటనలు చేయడం ద్వారా ఏమీ చేయలేం' అని వ్యాఖ్యానించారు.

## నేడే లోక్‌సభకు జమిలి ఎన్నికల బిల్లు




**న్యూఢిల్లీ:** మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లు డిసెంబర్ 17వ తేదీ మంగళవారంనాడు లోక్‌సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెడతారు. ఇంతకుముందు డిసెంబర్ 16వ తేదీన లోక్‌సభ బిజినెస్‌లో ఈ బిల్లు చేర్చారు. బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులను కూడా ప్రభుత్వం సర్క్యులేట్ చేసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20తో ముగియనున్నాయి.

**బిల్లుకు మోదీ క్యాబినెట్ ఆమోదం**

'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది. పార్లమెంటు నుంచి స్థానిక సంస్థల వరకూ ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ప్రభుత్వ పథకాల అమలుకు కూడా ఎలాంటి అవరోధం ఉండదని అంటోంది. ఏకకాలంలో ఎన్నికలు జరగాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని ప్రధానమంత్రి మోదీ ఇటీవల పలు సందర్భాల్లో చెబుతూ వచ్చారు.

కాగా, ప్రస్తుతానికి లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు మాత్రమే పరిమితం కావాలని కేబినెట్ నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలను ప్రస్తుతానికి మినహాయించాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు సమాచారం. జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందువల్ల దేశ సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని టీఎంసీ చెబుతుండగా, జమిలీ ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని కాంగ్రెస్ అంటోంది.

## నిర్మలా సీతారామన్‌కి ఆ విషయాన్ని గుర్తు చేసిన ఖర్గే



**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యు) నుంచి గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గుర్తు చేశారు. ఆమె జేఎన్‌యులో చదవు అభ్యసించారన్నారు. తాను మాత్రం మునిసిపాలిటి స్కూల్‌లోనే చదువుకొన్నానని గుర్తు చేశారు. అయితే ఆమె ఇంగ్లీష్.. హిందీలో మాట్లాడే విధానం చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. కాని.. ఆమె చర్యలు ఏ మాత్రం బాగోలేదన్నారు. భారత రాజ్యాంగంపై సోమవారం రాజ్యసభలో చర్చను మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నెహ్రూ హయాంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సందర్భంగా ఆమె సోదాహరణగా వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తనదైన శైలిలో ప్రతిస్పందించారు. త్రివర్ణ పతాకం, అశోక్ చక్రం, రాజ్యాంగాన్ని ద్వేషించిన వాళ్లు.. నేడు రాజ్యాంగం గురించి పాఠాలు చెబుతున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు.. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో గాంధీ, నెహ్రూ, బీఆర్ అంబేద్కర్ దిష్టి బొమ్మలను ఇదే వ్యక్తులు తలగబెట్టారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగంతోపాటు త్రివర్ణ పతాకాన్ని సైతం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వ్యతిరేకించిందన్నారు. ఎందుకంటే.. మనుస్మృతి ఆధారంగా లేదని వారు ఈ రాజ్యాంగాన్ని వ్యతిరేకించారని వివరించారు. కానీ 2002 జనవరి 26వ తేదీన తొలిసారిగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో బలవంతంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో పార్లమెంట్?లో భారత రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఆ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో నేడు, రేపు అంటే.. సోమవారం, మంగళవారాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాజ్యసభలో ఈ చర్చను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయంలో చోటు చేసుకున్న పరిణామాలు.. వాక్ స్వాతంత్రంపై సవరణ చేయడం తదితర అంశాలపై కేంద్ర మంత్రి కాస్తా ఘాటుగా స్పందించారు. దీంతో నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తనదైన శైలిలో రాజ్యసభలో కౌంటర్ ఇచ్చారు.

# వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

7 లక్షల కోట్లు అంటోందని ఆరోపించారు. ఇది ప్రజలను, సభను మోసం చేయడమేనంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అప్పులపై ఆర్థికమంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తేల్చిందన్నారు. ఆర్బీఐ విడుదల చేసిన హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ పేరుతో రిలీజ్ చేసిన నివేదికలో ఇది స్పష్టంగా ఉందన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు

2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల రూ. 3,89, 673 కోట్లకు చేరినట్టు ఆర్బీఐ పేర్కొందన్నారు. దీనిపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చారని మండిపడింది. దీని వల్ల బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించిందని నోటీసులో పేర్కొన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ఎల్పీ తరపున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామన్నారు. అసెంబ్లీ ప్రారంభమైన కాసేపటికే ప్రశ్నోత్తరాల సమయంలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై సభ దద్దరిల్లింది. పెండింగ్ బిల్లులు ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్ రావు నిలదీశారు. 690 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి సీతక్క చెప్పడంపై మండిపడ్డారు. బడాబడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నా ప్రభుత్వం సర్పంచులకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాలం నుంచి రూ.690 కోట్లు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను తిప్పించుకుంటున్నారని హరీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్, మంత్రులను, ఎందర్ని కలిసి మొర పెట్టుకున్నా పట్టించుకున్న వాళ్లే లేరని గట్టిగా నిలదీస్తే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. పల్లెలను కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని.. గొప్ప కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. పల్లె ప్రగతికి నెల 275 కోట్లు, పట్టణ ప్రగతికి 150 కోట్లు ఇచ్చామన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి : హరీష్

కేంద్ర ప్రభుత్వ చెబుతున్న లెక్కలు, దేశవ్యాప్తంగా ఉత్తమ గ్రామపంచాయతీలు ప్రకటిస్తే 20కిగాను 19 తెలంగాణ గ్రామాలకు వచ్చాయని గుర్తు చేశారు హరీష్. తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఅర్, బి ఆర్ ఎస్ దేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది



కాలంలో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదన్నారు హరీష్. ూఈఅ నిధులు విడుదల కావడం లేదు, 15 ఫైనాన్స్ కమిషన్ బిల్లులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. జిపి ఫండ్ కూడా ఖర్చు పెట్టుకోకుండా చేశారని ధ్వజమెత్తారు. బిల్లులు చెల్లించకుండా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు హరీష్. అప్పులు చేసి, బంగారం కుదువపెట్టి గ్రామ పంచాయతీ పనులు చేశారని వాటిని కూడా ఇవ్వలేదన్నారు. నవంబర్ నెలలోనే బడా కాంట్రాక్టర్లకు 1200 కోట్లు విడుదల చేశారని తెలిపారు. చిన్న పనులు చేసిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలకు బిల్లులు విడుదల చేయకుండా పగ బట్టారన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రోగాల మయంగా పల్లెల్లు: హరీష్‌రావు

గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడం వల్ల రోగాలు పెరిగాయన్న హరీష్... తెలంగాణ వెళ్తే జాగ్రత్త అంటూ అమెరికా హెచ్చరించిందని గుర్తు చేశారు. ఇది దేశానికి, తెలంగాణకు అవమానకరమన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం పూర్తై 9 నెలలు అయినా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వరు, జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన తేదీ చెప్పాలని డిమాండ్ చేశారు.

### హరీష్ కామెంట్స్‌పై శ్రీధర్‌బాబు ఫైర్

పల్లె ప్రగతి పేరుతో 270 కోట్లు విడుదల చేశామని హరీష్ చెప్పడం పచ్చి అబద్ధమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. అసలు ఇంతలా బకాయిలు పెరిగిపోవడానికి గత సర్కారు నిర్వాకమే కారణమని అన్నారు. 270 కోట్లు విడుదల చేసినట్టు అయితే ఇంత పెండింగ్ బిల్లులు ఎందుకు బకాయిలుగా ఉన్నాయో బీఆర్ఎస్ నాయకులే చెప్పాలని సవాల్ చేశారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. సర్పంచ్‌ల పదవీ కాలం 2024 ఫిబ్రవరితో ముగిసిందన్నారు. మరి ఇంత బకాయిలు ఎవరి హయాంలో పెట్టినవో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. వారి హయాంలోనే సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని శ్రీధర్‌బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను ఒక్కొక్కటిగా సరి చేసుకొని వస్తున్నామని... త్వరలోనే పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

### బీసీ సంక్షేమ లడాయి

శాసనసభలో సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు దుమారం రేపితే... శాసనమండలిలో బీసీ సంక్షేమం హాట్ టాపిక్ అయింది. బీసీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ 275 బిసి పాఠశాలలు, 31 డిగ్రీ బిసి కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. అగ్రికల్చర్ బిసి కళాశాల ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. 14 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బిసి గురుకులాలు ఏర్పాటు చేయలేదని వాపోయారు. బీసీ పాఠశాలలు ఏర్పాటు చేయకపోగా... విదేశీ విద్యకు సంబంధించి ఎలాంటి ప్రోత్సహకాలు లేవన్నారు కవిత. ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించారు. గురుకులాల్లో మెనూ మార్చామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఇంకా అది స్కూల్స్‌లో ప్రారంభం కాలేదన్నారు. నెలకు రెండుమూడు సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి నవోదయా విద్యాలయాలను ఎన్ని సాధించారనో చెప్పాలన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఏమైనా సాధించారా అని ప్రశ్నించారు.

### బీసీ సంక్షేమంపై చర్చకు సిద్ధమన్న పొన్నం ప్రభాకర్

కవిత విమర్శలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీలపై పదేళ్లలో చేసిన ఖర్చుపై సిద్ధమా అని సవాల్ చేశారు. పదేళ్లలో బీసీలకు కేసీఆర్ ప్రభుత్వం కేవలం 8వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. అందులో రెండు వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందని వివరించారు. అందులో కూడా కేవలం 800 కోట్లే ఖర్చు చేశారని సభ ముందు ఉంచారు. తాము బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా 42 కుల భవనాలను నిర్మించి తీరుతామన్నారు. అందు కోసమే కుల గణన చేస్తున్నట్టు తెలిపారు. వాటికి అనుగుణంగానే రిజర్వేషన్లు ఇతర ప్రయోజనాలు కల్పిస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# మీరు ఎన్ని రోజులు చెప్తే అన్ని రోజులు నిర్వహించాలా

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ లోన్లతో కలిసి మొత్తం లెక్కలు బయటపెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వ ఖాతాల్లోకే వస్తాయనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. శాసనసభలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కంటూఆయన చెప్పారు. అసెంబ్లీకి కేసీఆర్ రాకుండా కొసరు నేతలను పంపుతున్నారని మంత్రి మండిపడ్డారు. అసెంబ్లీకి కేసీఆర్ వస్తే ఆయనతో కూర్చొని మాట్లాడాలనే కోరిక తనకు వ్యక్తిగతంగా ఉన్నట్లు పొంగులేటి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోపించినట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్‌లో ఆదాయం తగ్గలేదని, పెరుగుతోందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలనా కాలంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. వైఎస్ఆర్ హయాంలోనూ ఇలానే ప్రచారం జరిగిందని మంత్రి మండిపడ్డారు. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.



### ఎన్ని రోజులంటే..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను మరో ఐదు రోజులపాటు నిర్వహించాలని శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ వెల్లడించారు. ఈనెల 21 వరకూ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు బీఏసీ ప్రకటించింది. ఇవాళ (సోమవారం) మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. ఈ సమావేశంలో అదానీ, రేవంత్ రెడ్డి ఉన్న టీషర్ట్స్ గురించి కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. టీషర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీషర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అంటూ హరీశ్ రావు ప్రశ్నించారు. అనంతరం సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశాయి. సభా పనిదినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకే వాకౌట్ చేసినట్లు ఆ పార్టీల నేతలు తెలిపారు.

### నాకు తెలియదా?

అయితే అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ సమావేశం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గా లేదంటూ భట్టి మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, పదేళ్లు పాలించిన వారికి ఈ విషయం తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పినట్లే సభా పనిదినాలు ఉండాలంటే ఎలా అని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో తెలియదా? అంటూ ధ్వజమెత్తారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

# మోదం... ఖేదం

-మొదటిపేజీ తరువాయి

10 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విజయాలను ఎత్తిచూపారు, కానీ అమలు చేయని హామీలపై విమర్శలను కొట్టివేశారు. 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నిల్లో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టింది. కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో సంక్షేమం, సంస్కరణ చర్యలు, పారదర్శకతోపాటు అనే హామీలు ఇచ్చింది. ఇది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల నెరవేరని ఆకాంక్షలతో పాటు, బీఆర్ఎస్ అనేక పెండింగ్ వాగ్దానాలు, నాటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు (కెసిఆర్) ఏకపక్ష పాలనా శైలికి వ్యతిరేకంగా ప్రజల అసంతృప్తి కాంగ్రెస్ విజయం ఖాయమైంది. అధికారం చేపట్టిన రెండు రోజులకే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పించారు. ఇప్పటికీ అమలవుతోంది. అయితే దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. తర్వాత ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఏయే పథకాలు ఎవరికి కావాలి.. ఎవరు అర్హులు అనే వివరాలు తెలుసుకుని కంప్యూటరీకరణ చేసింది. తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది. అయితే రేషన్ కార్డు నిబంధన విధించింది. దీంతో అర్హత ఉన్న చాలా మంది లబ్ధి పొందలేకపోతున్నారు. తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించింది. ఇది కూడా కొందరికే అందుతోంది. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న



బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కొత్త కార్డుల జారీపై నిర్ణయం తీసుకోలేదు. పథకాలకు రేషన్ కార్డు అర్హతగా పెట్టడంతో చాలా మంది కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రైతు రుణమాఫీ చేసినప్పటికీ చాలా మందికి అందలేదన్న అభిప్రాయం ఉంది. 80 శాతం మందికి రుణమాఫీ జరిగింది. అయినా ప్రతిపక్షాలు రుణమాఫీ చాలా మందికి కాలేదన్న ప్రచారం చేస్తున్నాయి. రూ.2 లక్షలకు పైగా రుణం తీసుకున్నవారికి మాత్రమే మాఫీ కాలేదని తెలుస్తోంది. ఇక రైతు భరోసా ఇవ్వలేదు. ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇక తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. కానీ రుణమాఫీ మినహా ఒక్క గ్యారంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. రూ.7 లక్షల కోట్ల అప్పుల కారణంగానే హామీలు అమలు చేయడం లేదని చెబుతోంది. పింఛన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటికీ అమలు కాలేదు. విద్యార్థులకు రూ.5 లక్షల రుణ కార్డులు, విద్యార్థినులకు స్కూటీలు అందలేదు. హైదరాబాద్‌లో ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా మొదట రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. కానీ, తర్వాత హైడ్రా తీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. పేదల ఇళ్లను కూల్చడంతో చాలా మంది వ్యతిరేకించారు. ఇక మూసీ ప్రక్షాళనపై రాజకీయ దుమారం కొనసాగుతోంది. ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక పేదలకు ఇందిరమ్మ పథకంలో ఇళ్లు నిర్మిస్తామని, సొంత జాగా ఉన్నవారికి రూ.5 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు చ్చింది. కానీ ఏడాది గడిచినా ఒక్కరికి కూఏడా ఇళ్లు ఇవ్వలేదు. ఇటీవలే ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తోంది. మొత్తంగా కాంగ్రెస్‌పాలనపై పూర్తిగా వ్యతిరేకత రాలేదు. దీంతో ప్రతిపక్ష బీఈఆర్ఎస్ అధినేత కూడా మౌనంగా ఉంటున్నారు. విమర్శించేందుకు పెద్దగా అంశాలు దొరకడం లేదు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావుతోనే ప్రభుత్వంపై విమర్శలు చేయిస్తున్నారు.

## సంక్రాంతి పండుగ నుంచి కొత్త రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది. దీంతో వీటి కోసం ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు.

### సన్నబియ్యం కూడా..

రేషన్ కార్డులపై ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్డుల జారీపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు ఉత్తమ్. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుందన్నారు. సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవుతుందన్నారు ఉత్తమ్. ఇప్పటికే ఈ విషయంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యాన్ని కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించారు.

### అర్హులకే ఇవ్వాలి

రేషన్ కార్డుల జారీపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక సూచనలు చేశారు. అవసరం ఉన్నవారికే కార్డులు ఇవ్వాలన్నారు. అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. కొందరు అనర్హులు కూడా రేషన్ కార్డులు పొంది సర్కారు ఖజానాకు గండికొడుతున్నారని తెలిపారు. పేదలకు మాత్రమే ప్రభుత్వం సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. కాగా, ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు అదనంగా మరో 36 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది.

## రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం.. జైలు టూరిజం బాగా నడుస్తోంది.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు



ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం పారిపోయింది : సబితా ఇంద్రారెడ్డి

రాష్ట్రంలో 1913 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని అన్నారు. విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# కేరళలో 'బాల' వికాసం

కేరళలో 'బాల' వికాసంపాఠశాలలంటే? ఏడంతస్తుల భవనాలు, ప్రహరీ గోడలు, ఖరీదైన స్కూల్ యూనిఫామ్స్ కాదు. మానవ జీవితాలను తీర్చిదిద్ది, జాతి భవిష్యత్తును రూపొందించే జీవన నిలయాలు, చైతన్య కేంద్రాలు. మానవీయ విలు వల్ని పాదుకొలిపే ఆధునిక దేవాలయాలు. అలాంటి విద్యా విధానం కేరళ రాష్ట్రంలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశాం.అక్టోబర్ 30,31న కోజికోడ్‌లో కేరళ బాల సంఘం ఏడో రాష్ట్ర మహాసభల సందర్భంగా సౌహర్ద సందేశకులుగా వెళ్లాము. అక్కడ ప్రపంచ మంతా ఒకే కుటుంబమనే విశ్వజనీన భావనకు పట్టం కడతారు. చదువులే కాదు, ఆటాపాటలతో పాటు జీవిత పాఠాలను నేర్పుతారు. తరగతి గదుల్లోనే నిజమైన పౌరులను తీర్చిదిద్దుతారు. మనిషి తత్వం, ప్రేమతత్వం, సోదరత్వం తోటివారికి తోడ్పడాలన్న ధృఢసంకల్పంతో ఏర్పడినదే కేరళ బాలసంఘం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, జాతీయోద్యమ స్ఫూర్తితో ఉచిత ఆహారం, బస్సు సౌకర్యం, కుల, మత, ప్రాంత, భాష లింగ వివక్ష లేని ప్రపంచ శాంతి, ప్రకృతి పర్యావరణ ఎజెండాగా, ఆకలి, అనారోగ్యం, పేదరికం, నిరుద్యోగం, సంపూర్ణ అక్షరాస్యత దిశగా.. బాలల హక్కుల్ని వివరిస్తూ అడుగులు వేసింది. పల్లెల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి భరోసా అయ్యింది. బాల సంఘం కేరళ మొత్తం విస్తరించింది. 14 జిల్లాలలో 210 ఏరియాలలో 2,279 గ్రామాలలో 31,258 యూనిట్స్‌లో 13 లక్షల బాలలతో విస్తరించింది. హరిపోటర్ నుండి అంతరిక్షం వరకు, గౌతమ బుద్ధుని నుంచి మహాత్మాగాంధీ వరకు, మాంటిస్సోరి నుండి గిజుబాయి వరకు ఎందరో మహనీయుల బాటలో బాల బాలికలను తీర్చిదిద్దుతున్నారు. అక్కడ పెద్దలు పిల్లలతో స్నేహం చేస్తారు. పిల్లలు చెప్పింది శ్రద్ధగా వింటారు. పిల్లల అభిప్రాయాలను తల్లిదండ్రులు పెద్దలు ఆచరించే సాంప్రదాయం వారి సంస్కృతిలోనే ఉంది. ఆంగ్లభాషతో పాటు అన్య భాషలు ఎన్ని నేర్చినా.. పాలనలో బోధనలో మాతృభాషపై మమకారం తగ్గలేదు. కేరళ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2013లోనే ఉనికిలోకి వచ్చింది. బాల కార్మిక రహిత రాష్ట్రంగా బాల కార్మికుల అక్రమ రవాణాపై పోరాడేందుకు బాలల సంరక్షణ యూనిట్ ఏర్పడి, అక్రమ రవాణా, పిల్లలు యాచకత్వం, అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిం చింది. డ్రాపౌట్స్ లేకుండా చూసే బాధ్యత చైల్డ్ హెల్ప్ డెస్క్, రెస్క్యూ ఫోర్స్ సహాయం సమన్వయంతో అధికారులు 24 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. బాల కార్మికుల జాడ కోసం వారానికి మూడు రోజులు తనిఖీలు నిర్వహిస్తారు. బాల్యం ఒక హక్కు, పిల్లల చదువుల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించి "బాల్యం బడిలోనే" ఉండాలి. కేరళ సమాజాన్ని ఒప్పించి తీర్మానం చేశారు. పాఠశాల మాత్రమే పిల్లలను పట్టించుకునే ఏకైక సంస్థగా గుర్తించింది. పిల్లల సర్వతోముఖా వికాసానికి తగినట్టుగా పాఠశాలలను అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. చదువుతోపాటు ఆటాపాటలు ఉంటాయి. ఆట స్థలాలు లేని స్కూల్స్‌కి అనుమతులుండవు. ప్రతి పాఠశాలలో పిఈటి, డ్రామా, క్రిప్ట్, డాన్స్ టీచర్ తప్పకుండా ఉండాలి. స్మార్ట్‌రూమ్స్ ఆధునిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు ప్రణాళిక ప్రతి బిడ్డకు ఉపయోగపడాలి. సమాజం భాగస్వామ్యం కాకుండా కేవలం ప్రభుత్వ కృషి ఫలితాలివ్వదు. అందుకే అన్ని రంగాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు అమలు జరుగుతాయి. పిల్లల మనోధైర్యానికి మార్షల్ ఆర్ట్స్ ప్రాచీన నృత్యాలు, అర్థం కాని పాఠ్యాంశాలను కళారూపాల ద్వారా అర్థం చేయిస్తారు. ఆటాపాటలు నిత్యజీవితంలో భాగమే. 'సమగ్ర' అనే పోర్టల్ ద్వారా కేరళ విద్యాశాఖ వెయ్యికి పైగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చి 45 వేల స్మార్ట్ రూమ్స్‌ను నిర్మించారు. లిటిల్ కైట్స్, ఐటి క్లబ్బులను, యూనిమేషన్స్, షార్ట్ ఫిలిమ్స్, సైబర్ భద్రత వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం గుడ్డు, వారానికి ఒకరోజు చికెన్ మూడువేల మంది పిల్లలు ఒకేసారి కలిసి భోజనం చేసే డైనింగ్ హాల్, పేరెంట్స్ విజిటింగ్ హాల్, అతిపెద్ద కిచెన్, ఆధునిక సంగీత వాయి ద్యాల శిక్షణలు, ప్రతి స్కూల్లో ఇండోర్ స్టేడియం, విద్య ఒకటే కాదు, బహుళ వైవిధ్య శిక్షణలతో, ఏ విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే? ఆ రంగంలో తమ ప్రతిభాపాటవాలు, ఉపాధి అవకాశాలు ఒక్కమాటలో చెప్పాలంటే? ఒక నిరుపేద విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది."వేనల్‌తుంబికల్" (వీధి నాటకాలు) ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో 210 బృందాలు నాలుగువేల మంది బాల కళాకారులు బాలల సామాజిక సమస్యలపై లక్షలాది మందితో ప్రదర్శనలిచ్చి పెద్దలకు సైతం చైతన్యం కల్పిస్తారు. ఆటాపాటల్లో సత్తా చాటుతున్న వారిని చిన్న వయస్సులోనే చేటరదీసి ప్రోత్సహిస్తున్నారు. శిక్షణలిచ్చి విశ్వ క్రీడల్లో విజేతలుగా నిలబెడుతున్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌లు, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మలయాళంలో బాల సాహిత్యా అకాడమీ ఏర్పడి, రచనలు, ముద్రణలు అక్కడి నుంచి వెలువడుతాయి. పుస్తక పఠనం, ప్రతి ఇంట్లో లైబ్రరీ, క్యాంపెయిన్ నిర్వహించి పఠనాసక్తిని పెంచుతారు. బాలల కార్యక్రమంలో కుటుంబాలు, పెద్దలు పాల్గొంటారు. రాజ్యాంగ పీఠికను చదివించడం బాలల అసెంబ్లీ, పార్లమెంటు కార్యక్రమాలు, లౌకిక, మానవత్వ, సమతా మమతల పండుగలు, వన భోజనాలు నిర్వహిస్తారు. సూర్య, చంద్ర గ్రహణాలు మూఢనమ్మకాలను సవాల్ చేస్తూ.. పదివేల మంది పిల్లలు రోడ్లు మీదికొచ్చి గ్రహణాన్ని వీక్షించారు. సైన్స్ వండర్ షోలతో కొత్త విషయాల్ని నేర్పిస్తారు. ఈ ప్రపంచం పిల్లలదే, ఎదగడానికి ఎల్లలు లేవు. విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో కేరళ ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తున్నది.

# పెన్షన్ దయాదాక్షిణ్యం కాదు.. అది ఉద్యోగి హక్కు!



డిసెంబర్ 17ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ. దేశవ్యాప్తంగా జిల్లా, మండల పెన్షనర్ల సంఘాల ఆధ్వర్యంలో అందుబాటులో గల సభ్యులంతా ఒక్కచోట చేరి, సీనియర్లకు సన్మానాలు, సత్తమ సేవకులకు అభినందనలు, పాత కొత్త విశ్రాంతుల కలయికలతో వేడుకగా సామూహిక భోజనాది కార్యక్రమాలను ఏటా నిర్వహించు కోవడం సంప్రదాయంగా మారింది. పెన్షన్ పొందడం ఉద్యోగికి ఒకరి ద్వారా దయాదాక్షిణ్యమో, భిక్షా కాదని, సుదీర్ఘ జీవన పోరాటంలో చేసిన త్యాగాలు, అందించిన అమూల్య సేవలకు గుర్తింపుగా, పెన్షన్ పొందే హక్కు ఉద్యోగికి ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలోని న్యామూర్తులు డి.ఎస్. నకారా కేసులో 1982 డిసెంబర్ 17నే యాదృచ్ఛికంగా పెన్షనర్లకు అనుకూల తీర్పు వెలువరించారు. సదరు తీర్పు తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ద్వారా చట్ట భద్రత కలిగింది.జీవిత మలి సంధ్యలో కోట్లాది రూపాయలు సంపాదించిన వారు కూడా తమ కుటుంబ సభ్యుల చేత నిర్లక్ష్యానికి గురవుతూ ఉంటారు. అయితే ఉద్యోగ విరమణ చేసిన పింఛను దారుల జీవిత చరమాంకం ఇందుకు భిన్నంగా కనిపిస్తుంది. విశ్రాంత ఉద్యోగి మరొకరికి భారం కాకుండా జీవించి ఉన్నన్ని రోజులు నెల నెలా పెన్షన్ రూపం లో డబ్బు చేతికి అందుతోంది. 80కి వయసు వచ్చినా పెన్షనర్లు ఉల్లాసంగా ఉండడానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ సౌకర్యం అనేది ఎవరూ కాదన లేని వాస్తవం. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వంకు సేవలందించి పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్. అలాంటి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని గత 5 ఏళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ ఆధ్వర్యంలో వివిధ రీతుల్లో ఉద్యమిస్తున్నారు. రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 4 ఏళ్లుగా ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రికి, దేశ ఆర్థిక మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ పెన్షనర్స్ కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని మనవి చేస్తున్నారు. అయినప్పటికి కేంద్రం నుంచి స్పందన లేక పోవడంతో వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ మొదటి వారంలో ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్ ,మున్సిపల్ చైర్మన్ ల తో ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డుల వినతులు పంపించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 లో బడ్జెట్ లో నైనా పెన్షనర్స్ కు ఆదాయపు పన్ను మినహాయింపు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారం, సంక్షేమం లక్ష్యంగా 2013 లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ను హైదరాబాద్ లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. 1969లో తెలంగాణ తొలి, తర్వాత మలి దశ ఉద్యమాల్లో పనిచేస్తూ, పలుసార్లు అరెస్టులకు గురయిన జగిత్యాల పట్టణ వాసి హరి అశోక్ కుమార్ లాంటి చిత్తశుద్ధి పట్టుదల గల సమర్థ నాయకుల సలహాలతో ఎన్నో ఉద్యమాలు నడుస్తున్నాయి. కేసిఆర్ నేతృత్వంలోని గత రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం పీఆర్సీ ఇచ్చింది. పదవీ విరమణ వయసు 61 ఏళ్లకు పెంచింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా 70 ఏళ్లకే క్వాంటం పెన్షన్, గ్రాట్యుటీ రూ.16 లక్షలకు మంజూరు చేయడం జరిగింది. పెన్షనర్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణలకు టీ యాప్ సౌకర్యం కల్పించి పలు ఇబ్బందులను ప్రభుత్వం తొలగించింది. అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఆరోగ్య కార్డుల నగదు రహిత వైద్య సేవలు అందించాలని, పీఆర్సీ బకాయిలు వాయిదాలు లేకుండా ఒకేసారి చెల్లించాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను , పెన్షనర్ల కు ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కేంద్ర ప్రభుత్వంను పెక్షనర్లు కోరడం సమంజసం.దేశానికి స్వాతంత్రం వచ్చాక మౌలిక సదుపాయాలు లేని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలందిస్తునే ఉన్నారు. సమాజం విప్లవాత్మక మార్పులు రావాలన్నా%ా% అభివృద్ధి పనులు అందరికీ ఉపయోగపడాలనే ఆలోచనలకు అనుభవం అతి ముఖ్యమైన అంశం. తమ జీవితం అంతా ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యోగ ప్రయాణం చేసి విశ్రాంతి తీసుకుంటూ తమ అనుభవాలను, ఆలోచనలను అందిస్తూ.. విశ్రాంత ఉద్యోగులు సమాజాభివృద్ధికి పాటు పడుతున్నారు. అలాంటి విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వం సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్ ను దృష్టిలో ఉంచుకొని పలు రాయితీలు కల్పించాలని పెన్షనర్లు కోరుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో, రైళ్లలో 50 శాతం రాయితీ కల్పించాలని, ఆరోగ్య కార్డులు ద్వారా అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, ఆదాయపు పన్ను నుంచి పెన్షనర్స్ ను మినహాయించాలని చేస్తున్న విజ్ఞప్తులు న్యాయబద్ధం అని భావించాలి.

# గోదాదేవి పాశురాలలో సామాజిక దృక్పథం



తిరుప్పావై' అనేది దివ్యప్రబంధం. ఇది ద్రావిడ వేదంగా పరిగణింప బడుతున్నది. 'తిరుప్పావై' అనగా...'తిరు' అంటే శ్రీ. 'శ్రీ' అంటే లక్ష్మి, సంపద, మోక్షం – అని అర్థాలున్నవి. 'పావై' అంటే వ్రతం. నియమ నిష్ఠలతో ఆచరించబడే సంకల్ప వ్రతం' అనబడుతుంది. కలియుగంలో మానవ కన్యగా జన్మించి గోదాదేవిగా పెరెన్నక గన్న ఆండాళ్ భగవంతుడినే తన భర్తగా భావించి, ఆయనను చేపట్టడానికి సంకల్పించిన వ్రతమే తిరుప్పావై వ్రతం.తిరుప్పావై విష్ణువును కీర్తిస్తూ, గోదాదేవి మూల ద్రావిడంలో గానం చేసిన ముప్ఫై పాశురాల గీతమాలిక. పాశురము అంటే ఛందోబద్ధంగా ఉన్న పాటలని అర్థం. ఇది పన్నిద్దరాళ్వార్లు రచించిన నాలాయిర దివ్య ప్రబంధములో ఒక ముఖ్య భాగమై, తమిళ సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఆండాళ్ అసలు పేరు కోదై. కోదై అంటే మాలిక. ఆ పేరు పెట్టగా, అది క్రమంగా గోదాగా మారింది... గోదాదేవి సామాజిక దృక్పథంతోనే సకలోపనిషత్ సారంగా తిరుప్పావైని రచించి గానం చేసింది. గోదాదేవి రచించిన 30 పాశురాలు స్థూలంగా మంచిని ప్రబోధిస్తాయి. మంచిగా జీవించమని, తోటివారికి సాయపడమని, భగవదారాధన తప్పనిసరిగా చేయమని ఈ ప్రబోధాలు సూచిస్తాయి. మొదటి అయిదు పాశురాలు ఉపోద్ఘాతం, తిరుప్పావై యొక్క ముఖ్యోద్దేశ్యాన్ని తెలియ జేస్తాయి. తరువాతి పది పాశురాల్లో, గోదాదేవి చెలులతో కలిసి పూలను సేకరిస్తూ, పల్లె వాతావరణాన్ని వర్ణించే అంశాలు ఉంటాయి. అనంతర ఐదు పాశురాలు గోదాదేవి తన చెలులతో కలిసి చేసిన దేవాలయ సందర్శనను వివరిస్తాయి. భగవంతుడిని నిద్ర మేల్కొలపడానికి ఆండాళ్ సుప్రభాతాన్ని ఆలపిస్తుంది. చివరి తొమ్మిది పాశురాలు భగవద్విభూతిని వర్ణిస్తాయి. గోదాదేవి పూల లాంటి సహజత్వం, పాలకడలి లాంటి నిర్మలత్వం గల ఆమె జీవన తత్త్వానికి పాటలకు పరవశుడయ్యాడు కృష్ణుడు. తులసీవనంలో పుట్టిన స్వభావ సిద్ధమైన జ్ఞానభక్తి సౌరభ సమృద్ధ గోదాదేవి, భగవంతునే మేల్కొప్పిన పరమ విలక్షణ వ్యక్తిత్వం గల భక్తురాలు. సామాజిక దృక్పథంతో వేదోపనిషత్తుల సారాన్ని, పురాణేతిహాసాల్లోని ధర్మాలను, తన పాటలలో నిక్షిప్తపరచి లోకానికి అందించింది. పాటలలో ఉపనిషత్తు రహస్యాలు శ్రీకృష్ణ లీలలు. పరమాత్మను చేరుకునేందుకు అనుసరించాల్సిన భక్తి మార్గాలు, పల్లె అందాలు, ఉదయకాలపు వర్ణనలు మొదలైన విషయాలు పొందు పర్చబడ్డాయి. విశ్వమానవ సౌభ్రాతృత్వంతో తనతోపాటు లోకులందరూ తిరుప్పావై వ్రతం ఆచరించాలని 'వైయత్తువాళ్ వీర్ కాళ్' (తి.పా. 2) అంటూ ఈ భూమియందే తరించాలనుకునే వారందరికీ ఆహ్వానం పలికింది గోదాదేవి. గోదాదేవి పరమపదం చేర్చుటకే ప్రధానంగా ఈ ప్రబంధం చెప్పినప్పటికీ ప్రయోజనాలను ఆశించి, మనలను మంచి గుణాలు కలవారిగా తీర్చిదిద్దాలని ఎన్నో మంచి ఉపదేశాలను చేసింది. పెద్దలు చేయని పనులను ఎట్టి పరిస్థితులలో చేయవద్దని, ఒకరి గురించి వారికి నష్టం కలిగించే రీతిలో వేరొకరి వద్దకు వెళ్ళి చాడీలు చెప్పవద్దని.. పేదవారికి, బ్రాహ్మణులకు దానధర్మాలు చేయాలని దాన ధర్మాలు ఎదుటివాడు సంతృప్తి పడినంత చేయడమే కాక ఏమీ చేయని వానివలె గర్వం, అహంకారం లేకుండా ఉండాలని సందేశం ఇచ్చింది. ప్రాతఃకాలంలో స్నానమాచరించడం, సాత్వికాహార స్వీకరణ, విషయ సుఖాలపై విరక్తి, సత్యమార్గానుసరణ, అహంకార మమకారాలకు, దైన్యానికి లోనుకాకుండా ఉండటం మున్నగు అంశాలను అంతర్గతంగా తన పాశు రాలలో సందేశాత్మకంగా వివరించింది. మానవుడు పాప పంకిలంలో పడక సచ్ఛీలుడై జీవన్ముక్తుడు కావాలని ఆమె దృక్పథం. మానవులు ఎవరి ధర్మాన్ని వారు తప్పక పాటిస్తే ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంత జీవనం సాగిస్తారని భావించింది. తిరుప్పావై ధ్వన్యర్థ గ్రంథరాజమని అంగీకరిం చిన విషయమే. పరుషముగా మాటాడరాదని, అందరిపట్ల పూజ్యభావం కలిగి ఉండాలని, తన తప్పును ఎత్తిచూపిన ప్పుడు. ఏమాత్రం బాధపడక సంతోషంగా స్వీకరించే ఉత్తమగుణం ఉండాలని అహంకారం పూర్తిగా నశిస్తేనే ఇవి జరుగుతాయని తెలియ జేసింది. ఏది మంచో ఏది చెడో వివేచన చేసుకోమని హెచ్చరించింది.యోగ, ధ్యానాదులు అత్యంత ఆరోగ్య ప్రదాతలనే అంతరార్థాన్ని వక్కాణించింది. చివరి పాశురం ఫలశ్రుతి. ఎవరైతే ఈ పాశురాలు గానం చేస్తారో, వారికి భగవత్ కృప తప్పకుండా కలుగుతుందని అందులో హామీ ఇస్తుంది. గోదాతల్లి సామాజిక దృక్పథంతోనే ప్రజలను భక్తి, నీతి మార్గాలవైపు నడిపించాలని, తానాచరించి చూపిన వ్రతం శ్రీవ్రతం, కాత్యాయని వ్రతం, ధనుర్మాస వ్రతం అనే వ్రతాన్ని ఆచరించి, ఈ ఉత్తమ గుణాలను అలవాటు చేసుకొనగలిగితే ఆ తల్లి సామాజిక స్పృహను అర్థంచేసుకున్న వారమవుతాం. అపురూపమైన, మానవజన్మను సార్ధకం చేసుకున్న వారం అవుతాం.

# ఆర్భాటాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదు

**సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..**
**అబద్దాల ప్రచారం మానుకోవాలి..**
**నిధుల వివరాలు స్పష్టంగా తెలియజేయాలి..**
**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్..**



**రామాయంపేట,డిసెంబర్16** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాల విషయంలో స్పష్టమైన వైఖరి తెలియజేయాలని బిజెపి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పంజా విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన సోమవారం విలేకరితో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విషయంలో సంక్షేమ పథకం అమలు చేస్తున్న విధుల గురించి తప్పుడు సంకేతాలు ప్రజలకు అందజేస్తుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన 6 గ్యారంటీల విషయంలో ఆర్భాటాలు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని,ఆయన విమర్శించారు.ఇచ్చిన సంక్షేమ పథకాలు ఏక్కడ కూడా అమలు చేయకపోవడంతో పాటు కేవలం వారి అంగు ఆర్భాటాలకు ప్రాధమిక ఇస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమ పథకాలు అమలు కోసం ఇప్పటికి ప్రయత్నించడం లేదని విమర్శించారు.మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రచారానికి పరిమితమవుతున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క కార్యక్రమం చేపట్టడం లేదని ఆరోపించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన వైఖరి లేకుండా నోటికి వచ్చినట్లు,ఇష్టం వచ్చినట్లు నిధులు వచ్చాయని మాటలు చెప్పారే తప్ప అమలు అయినట్లు ఎక్కడ కూడా నిరూపించ లేరని ఆయన మండిపడ్డారు.ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, స్పష్టమైన వైఖరి అవలంబించాలని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంతో పాటు దేశంలో ఎక్కడైనా విధులు విడుదలయితే అందుకు సంబంధించి ప్రాంత వర్ణ వర్గాలకు సంబంధించి స్పష్టంగా నిధులు విడుదల అవుతాయని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఏక్కడ పడితే అక్కడ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇవ్వకుండా కచ్చితంగా నిధులు ఎక్కడ విడుదలై వాటిని ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రజలకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్,బిజెపి సీనియర్ నాయకులు వెలుముల సిద్ధ రాములు,బిజెపి సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం





**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి..**
**రాష్ట్రస్థాయి ఖేలోస్తావ్ 2.0 క్రికెట్ ఛాంపియన్స్ మోజర్ల ఉద్యాన కళాశాల..**
**కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య**

**మోజర్ల,డిసెంబర్ 16**క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.వికారాబాద్ జిల్లా చేవెళ్లలో సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ (ఎస్ జి ఐ) డిసెంబర్ 13 నుండి నుంచి 15 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖేలోస్తవ్ 2.0 క్రీడా,2024 పోటీలలో మోజర్లలోని ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని క్రికెట్ లో ప్రథమ స్థానంలో నిలిచారు.రాష్ట్రంలోని వివిధ కళాశాలల క్రికెట్ టీములతో పోటీపడి ఛాంపియన్స్ గా గెలుపొందారు.ఈ సందర్భంగా పదివేల ప్రైజ్ మనీతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ అందుకున్నారు.నాలుగో సంవత్సరం చదువుతున్న నేనావత్ నరేష్ కెప్టెన్ ఆధ్వర్యంలో క్రికెట్ టీం ఈ విజయం సాధించింది. మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు.అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరు గవుతాయని సూచించారు.క్రీడలో ఆడటం ద్వారా చిన్నతనం నుంచే టీమ్ స్పిరిట్ తో ముందుకు సాగాలని విద్యార్థులని కోరారు.విద్యార్థులు క్రీడలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ విద్య, భాస్కర్,శ్రీనివాస్,ఫిజికల్ డైరెక్టర్ మహేష్, విద్యార్థులు,కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

**ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన**
**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 16** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బస్తీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ మాట్లాడుతూ...ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు.సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ వివరాలు అడిగి,వారికి పలు సూచనలు చేశారు.స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందన్నారు.ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల వివరాలను ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేయడానికి సర్వే చేస్తున్నామన్నారు.

## ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి.కొండలు ముదిరాజ్



**రాజేంద్రనగర్,డిసెంబర్16** ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి.కొండలు ముదిరాజ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చారని గుర్తు చేశారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసేలా చొరవ చూపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను ఆయన ప్రైవేట్ ఉద్యోగుల సంఘం సభ్యులతో కలిశారు.ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు.అనంతరం డి.కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ...స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ చర్చించామన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది చట్టం చేసేలా కృషి చేయాలని కోరామన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం వచ్చేలా తన వంతు కృషి చేస్తానని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కొండల ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ రాజ్,జనరల్ సెక్రెటరీలు బి.గట్టయ్య,విజయ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్లు అర్జున్ రెడ్డి,ప్రశాంత్ గౌడ్,మైపాల్ పాల్గొన్నారు.

## నిజాంపేటలో చలి పంజా



**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా చలి తీవ్రత విజృంభిస్తుంది.ఈ చలి తీవ్రత ఎక్కువ కావడం గ్రామాలలోని ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.మండలంలో 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 9 కావస్తున్న చలి తీవ్రతకు ప్రజలు బయటకు వెళ్లడంలేదు.జనాలు చలిని తట్టుకునేందుకు మంటలు కాస్తున్నారు.మరో రెండు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికార సూచించినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## నిజాంపేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు




**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం ఏఎస్ఐ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలన్నారు అలాగే ఆర్.సి,లైసెన్స్,ఇన్సూరెన్స్, తప్పనిసరి కలిగి ఉండాలన్నారు.వాహనానికి సంబంధించిన పేపర్లు వెంట ఉంచుకోవాలని వాహనదారులు సూచించారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రజాక్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.


## బుద్వేల్ రైల్వే స్టేషన్ కూడలిలో బస్సులు నిలపాలి..

**చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్16** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వేస్టేషన్ కూడలి లో బస్సులు నిలుపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి అన్నారు.సోమవారం ఈ మేరకు రాజేంద్రనగర్ డిపో మేనేజర్ కు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ రైల్వేస్టేషన్ కాలనీ కూడలిలో ప్రయాణికులకు షెల్టర్ ఏర్పాటుతో పాటు అన్ని బస్సులు ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుద్వేల్ రైల్వేస్టేషన్ కాలనీ కూడలి వద్ద ఇటు హైదరాబాద్ వైపు వచ్చే బస్సులు,అటు శంషాబాద్ వెళ్లే ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.కాటేదాన్ శ్రీ రాంకాలనీ,నేతాజీనగర్ ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నల్లుట్ల జగన్,వినయ్ రెడ్డి,మాగాని శివ,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం






**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక..**

**రంగారెడ్డి,డిసెంబర్16** సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు.సోమవారం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యవర్గం లో కార్యనిర్వాహక అధ్యక్షులు రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,మహిళా ఉపాధ్యక్షురాలు వేముల పుష్పాలత,సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ లు నియమితులయ్యారు.ఈ మేరకు నియామకపత్రాలను సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నా రు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియో గం చేసుకొని గ్రామ పంచాయతి నుంచి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు.రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్,మహిళా ఉపాధ్యక్షురాలుగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4(1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం,రిజిస్టర్ 1,రిజిస్టర్ 2న గల కాపీలను ఉచితంగా,స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సీబీఐ, సీఐడీ,కోర్టు జడ్జిమెంట్,దేశ భద్రత సమాచారం,పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరిస్తాం..

**ప్రజావాణిలో 2 ఫిర్యాదులు..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 16**ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ పర్యవేక్షణలో సర్కిల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించిన ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ. ప్రజల నుంచి అనుకున్న విధంగా దరఖాస్తులు రావడంలేదని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో బస్తీ,కాలనీ వాసులు స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేయాలని సూచించారు.అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికుడిని ఆదుకోవాలి..

**సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్ర కుమార్**




**రాజేంద్రనగర్,డిసెంబర్16** పని చేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురైన కార్మికుడిని ఆదుకోవాలని పరిశ్రమ యజమానిని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ కోరారు.ఈ మేరకు సోమవారం సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో గాయపడ్డ కార్మికుడికి న్యాయం చేయాలని పరిశ్రమ యజమానిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం మోడ్ వర్బ్ ప్లైవుడ్ పరిశ్రమలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని అన్నారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక ప్రాంతంలో ఈ సంవత్సరం మార్చి నెలలో ప్లై వుడ్ సీడ్స్ ప్యాకింగ్ లోడింగ్ చేస్తున్న సందర్భంలో కాలు జారి ఎడమ కాలు పాదం దగ్గర ఫ్యాక్చర్ అయ్యిందన్నారు.అయితే ఆర్థికంగా సాయం చేయాలని పరిశ్రమ యజమాని కార్మికుడిని పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ ఇప్పుడు,అప్పుడు అని ఇబ్బందికి గురిచేస్తున్నాడని బాధితుడు తమ దృష్టికి తెచ్చారన్నారు.వెంటనే విషయం తెలుసుకున్న తాము సీఐటీయూ రాజేంద్రనగర్ మండల నాయకులు బజ్జలకూర స్వామి,పరిశ్రమ దగ్గరకు వెళ్లి యజమానిని కలిసి కార్మికుడికి జరిగిన వాస్తవ అన్యాయం రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు.కార్మికుడికి చికిత్సకు అయిన ఖర్చులు, వేతనం కలిపి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సాయి కిరణ్, కార్మికుడు భైరవనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్,డిసెంబర్16(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబందిత అధికారులకు పలుసూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సై,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తు న్నామని తెలిపారు.

## పలు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలన

**పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) కొనసాగింపు**

**జిల్లా వ్యాప్తంగా 16 సెంటర్లలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్షలు**

**జవాబు పత్రాల తరలింపు వరకు**

**పోలీసు బందోబస్తు కొనసాగింపు**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,డిసెంబర్16(సూర్య రేఖ)** మెదక్ పట్టణంలోని వివిధ గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..గ్రూపు 2 రెండవ రోజు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జిల్లాలోని 16 కేంద్రాలలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.రెండవ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు.ఎలాంటి సభలు ర్యాలీలు సమావేశాలకు అనుమతులు లేవని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ నిరంతరం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తుండాలని సూచించారు.

## భూపాల్ నగర్ వద్ద వెల్ఫేర్ క్యాంపు స్కీంను ప్రజలు సద్వినియోగించుకోవాలి..

**కే.చెన్నయ్య,సలీంలు**




**రాజేంద్రనగర్,డిసెంబర్16**



రాజేంద్రనగర్ మండల్ అత్తాపూర్ డివిజన్ లో జలాల్ బాబానగర్,భూపాల్ నగర్ వద్ద వెల్ఫేర్ క్యాంపు స్కీంను ప్రజలు సద్వినియోగించుకోవాలని భవన నిర్మాణ గ్రేటర్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య, మైనార్టీ ప్రెసిడెంట్ సలీంలు అన్నారు. ఇందులో పలు సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా లేబర్ కార్డు,ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్ అప్డేట్,ఈశాన్ కార్డ్,ఏబీహెచ్ హెల్త్ కార్డు,మ్యారేజ్ సర్టిఫికెట్,షాది ముబారక్, ఇన్కమ్ సర్టిఫికెట్,పింఛన్ స్కీం, స్టేట్ పోస్ట్ మాట్రిక్స్ స్కాలర్షిప్ తదితరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఈ అవకాశాన్ని కల్పిస్తుందని వివరించారు.అన్ని సర్టిఫికేట్లను పొందాలని సూచించారు.

## నవ వధువు అదృశ్యం



**రాజేంద్రనగర్,డిసెంబర్16**నవ వధువు అదృశ్యం పెళ్లయిన పది రోజులకే ఓ నవవధువు అదృష్టమైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మామిడి కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం...దర్గా ఖలీస్ పరాఫత్ కూతురు మీద బేగం (21)వివాహం పది రోజుల క్రితం ఇదే ప్రాంతానికి చెందిన యువకునితో జరిగింది.ఆదివారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వెళ్లిన బేగం తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధుమిత్రులు, తెలిసినవారు ఇళ్లల్లో వాకాపు చేసిన ఫలితం లేకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మెరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ,కాంగ్రెస్‌లతో ప్రజలు విసిగిపోయారు






**సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి :**

**మాజీ మంత్రి ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్16** ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో,కేంద్రంలో బీజేపీ పాలనతో విసిగిపోయారని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.కాంగ్రెస్ రాష్ట్రంలో అరాచక పాలనను సాగిస్తుందని ఎద్దేవా చేశారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ కు చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాజీమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లిందన్నారు.పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మా కంటికి రెప్పలా మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని, ఇప్పుడున్న ప్రభుత్వం కనీసం రైతు బంధు ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,మాజీ కౌన్సిలర్ భగవాన్ దాస్, రత్నం ఉప్పల్,శ్రీను,కార్తీక్ ముదిరాజ్,ఆనంద్, లక్ష్మణ్, సంతోష్, విజయ్, నజీబ్, ఫెరోజ్, రాజు, లోకేష్, రిషి, వేదాంత, వినోద్ వీరితో పాటు సబితా ఇంద్రారెడ్డికి ఆకర్షితులై మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# నిర్మాణాలను కూల్చివేసిన ఘటనలో జమాలి బ్రదర్స్ సహా 20 మంది అరెస్ట్

**రాజేంద్రనగర్,డిసెంబర్16** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద వివాదాస్పద స్థలంలో ప్రత్యర్థులు నిర్మాణాలను కూల్చివేయడం ఉద్రిక్తతకు దారి తీసింది.బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు ప్రధాన నిందితులైన జమాలి బ్రదర్స్ సహా మొత్తం 20 నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.మరోవైపు కూల్చివేతకు ఉపయోగించిన జేసీబీలను సైతం పోలీసులు సీజ్ చేశారు.కలకలం సృష్టించిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్,బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఆదివారం చోటుచేసుకుంది.సీఐ బాలరాజు కథనం ప్రకారం..శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్,బెంగళూరు జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 204 లోని కోట్లాది రూపాయల విలువ చేసే భూమికి సంబంధించి ఉస్మాన్ షాదీ కుటుంభానికి జమాలి బ్రదర్స్ కుటుంబానికి మధ్యన గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది.కోట్లాది రూపాయల విలువ చేసే భూమి తమదంటే తమదంటూ రెండు వర్గాలు న్యాయస్థానంలో పోరాటం సాగిస్తున్నాయి.అయితే ఉస్మాన్ షాదీ తమ భూమి వ్యవహారాలను అతని అల్లుడైన అబ్దుల్లా షాదీకి (కేర్ టేకర్ గా) అప్పగించాడు.దీంతో అబ్దుల్లా షాదీ ఇటీవల తమకు సంబంధించిన భూమిలో తాత్కాలిక నిర్మాణాలను చేపట్టి అద్దెకు ఇచ్చాడు.ఇదిలా ఉండగా ప్రత్యర్థి వర్గమైన జమాలి బ్రదర్స్ ఆదివారం ఉదయం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులను రంగంలోకి దింపి జేసీబీల సాయంతో అబ్దుల్లా షాది చేపట్టిన పలు నిర్మాణాలను కూల్చి వేయించారని సీఐ బాలరాజు వెల్లడించారు.దీంతో బాధిత కుటుంబం ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.రంగంలోకి దిగిన పోలీసులు జమాలి బ్రదర్స్ సహా కూల్చివేతలకు పాల్పడ్డ దాదాపు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లు సీఐ బాలరాజు వెల్లడించారు.అంతేకాకుండా కూల్చివేతలకు ఉపయోగించిన జేసీబీలను సైతం సీజ్ చేసినట్లు తెలిపారు.





# కొంతాన్ పల్లిలో గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురు స్వామి

**అధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ..**

**కొల్చారం,డిసెంబర్16 (సూర్యరేఖ)** హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి మహాపడి పూజ ఆదివారం ఉదయం కొంతాన్ పల్లిలో గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డిసెంబర్ 15వ తేదీ ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి 18 మెట్లకు మహాపడి పూజ అభిషేకం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ...అయ్యప్ప పూజా సాంప్రదాయం కొంతాన్ పల్లిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్రా స్థలాలలో ప్రధానమైనది అని అన్నారు.శబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారి గా పూజిస్తారని తెలిపారు. కేరళలోనే కుళతుపుళలో అయ్యప్పను బాలుని రూపంలో అర్చిస్తారన్నారు.అచ్చన్ కోవిల్లో పుష్కల, పూర్ణ అనే దేవేరుల సమేతుడైన అయ్యప్పను పూజిస్తారనీ తెలిపారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధికి భక్తులు దర్శనార్థులై వెళుతుంటామని తెలిపారు శ్రీ విఘ్నేశ్వర అదంగ పూజ,శ్రీ విఘ్నేశ్వర అశ్టోతర శతనామావళి,శ్రీ సుబ్రహ్మన్యేశ్వర స్వామి అష్టపూజ,శ్రీ సుబ్రహ్మన్యేశ్వర స్వామి అశ్టోతర శతనామావళి,శ్రీ అయ్యప్ప స్వామి అష్ట పూజ,శ్రీ అయ్యప్ప స్వామి అశ్టోతర శతనమావళి,శ్రీ అయ్యప్ప స్వామి శరను ఘోష వినిపిస్తుందని తెలిపారు.హరిహరసుతుడు అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులు నెయ్యాభిషేకం క్రతువును విశిష్టమైందిగా భావిస్తారనీ తెలిపారు. ఇరుముడిలో తీసుకెళ్లే నేతితో స్వామికి అభిషేకం నిర్వహిస్తారని అన్నారు. అయ్యప్ప మాలను ధరించి దీక్ష చేసే భక్తులు నిత్యం స్వామినామ స్మరణతోనే జీవిస్తారని తెలిపారు. శరణఘోషలు, భజనలతో స్వామిని పూజిస్తూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేస్తారని, అయితే అయ్యప్ప స్వామిని నెయ్యాభిషేక ప్రియుడని,కర్పూర ప్రియుడని, గందాభిషేక ప్రియుడిని, విభూది అభిషేక ప్రియుడు,చక్కర అభిషేక ప్రియుడు అంటారని తెలిపారు. శబరిమలలో నెయ్యాభిషేకానికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కి స్వామి దర్శనం చేసుకున్న భక్తులు తర్వాత జరిగే నెయ్యాభిషేకంలో పాల్గొంటారని వివరించారు. అందుకే దీక్షచేసిన భక్తులు శబరిగిరీశుడి దర్శనానికి వెళ్లే ముందు ఇరుముడి ధరిస్తారనీ తెలిపారు. ఈ ఇరుముడిలో ప్రధానమైంది నెయ్యితో నింపిన టెంకాయ,టెంకాయలోని నీటిని తీసి,ఆవు నేతిని నింపుతారనీ తెలిపారు.దీక్షచేసిన భక్తులు ఎంతో పవిత్రంగా టెంకాయను ఇరుముడిలో కట్టి శబరిమలకు చేరుకుంటారనీ సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,రేణుక,కైలాష్ రామచంద్రం గుప్త,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, సరస్వతి, గైనిభైటి ఆంజనేయులుగౌడ్,మనీష తోపాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.




## శివాలయంలో ప్రత్యేక పూజలు



**రామాయంపేట,డిసెంబర్16(సూర్య రేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఉన్న శివాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం అభిషేకము చేసి ప్రత్యేక పూజలు చేశారు.శివుని ఆశీస్సులతో గ్రామంలో అందరికీ మంచి జరగాలని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, అల్లాడి వెంకటేష్,రమేష్ రెడ్డి, నాగులు, జహీరుద్దీన్, బొట్ల బాబు,శ్రీధర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శివాలయం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలి

**మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్**

**యాచారం,డిసెంబర్16(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు.సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహించారు.ఇందిరమ్మ కమిటిలను కూడా గ్రామాల్లో వేశారు.నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అమె కోరారు.ఒకే ఇంట్లో ముగ్గురు, నల్గురు అన్నదమ్ములు ఉండి పెండ్లిలు అయ్యి ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారు.అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని అన్నారు.ఇంటి స్థలం సైతం కెటాయించి ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్న వారవుతారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు,రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.



## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 2 పరీక్షలు

**సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,డిసెంబర్26(సూర్య రేఖ)** రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షలను జిల్లాలోని 16 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.రెండవ రోజు గ్రూప్ -2 పరీక్షల సందర్బంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా కేంద్రం లోని పలు కళాశాలలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని,తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు.ఈ పరీక్షలు సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్,జిల్లా అదనపు ఎస్పీ,డీఎస్పీ, సీఐలు, పోలీస్ అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గోరక్ష మహాపాదయాత్ర..

**స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములు...**



**రామయంపేట,డిసెంబర్16(సూర్య రేఖ)** గోరక్షణ,భూ రక్షణ,పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,గోమాత లేనిదే మానవ మనగడ లేదని బాలకృష్ణ గురుస్వామి అన్నారు.గోవుల రక్షణ కోసం అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గో రక్ష మహాపాదయాత్ర మెదక్ జిల్లా రామాయంపేట చేరుకుంది.కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బాలకృష్ణ గురుస్వామి గోమాతతో చేస్తున్న పాదయాత్రకు స్థానిక అయ్యప్ప స్వాములు గణేష్ స్వాగతం పలికారు.సిద్దిపేట చౌరస్తా వద్ద గోమాతకు మంగళహారతులతో స్వాగతం పలికి డప్పు వాయిద్యాల మధ్య ర్యాలీ నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ..ఎరువులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల విషతుల్యమైన ఆహారం తింటున్నామని తద్వారా ఎంతోమంది అనారోగ్యాల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా ప్రతిరోజు 50 వేలకు పైగా ఆవులు వధకు గురవుతున్నాయని,గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.నేటికీ 81 రోజులపాటు ఈ పాదయాత్ర పూర్తయిందని 2530 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్టు ఆయన తెలిపారు.పాదయాత్రకు స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి,మర్కు నగేష్ గురుస్వామి,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ,స్థానిక అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఆర్ 60వ వ్యవస్థాపక దినోత్సవం..




**రాజేంద్రనగర్,డిసెంబరు16** రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం.సుందరం ఆద్వర్యంలో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ త్రిలోచన్ మహపాత్ర పాల్గొని డాక్టర్ ఎస్పీఎస్ శాస్త్రీ మెమోరియల్ లెక్చర్ ను అందజేశారు.దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు.వరి శాస్త్రవేత్తలు కనుగొన్న అనేక రకాల విత్తనాలు నేడు భారత దేశ వ్యాప్తంగా వాడుకలో ఉన్నాయన్నారు.రైతాంగానికి మేలు చేసే విదంగా మరిన్ని పరిశోధనలు రావాలన్నారు.ఐఐఆర్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో చేస్తున్న కృషి గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య.ఎస్ బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్,ఐసీఏఆర్ కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి.కే యాదవ,నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు,ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ అర్ కె మధుర్,ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ లో చేపడుతున్న పరిశోధనలకు సంబందించిన పలు పబ్లికేషన్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ కు చెందిన డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

**ఐఐఆర్ఆర్ కు చెందిన కె. మల్లికార్జునుడుకు బెస్ట్ వర్కర్ అవార్డు :**
ఐఐఆర్ఆర్ లో అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె.మల్లికార్జునుడు కు బెస్ట్ వర్కర్ అవార్డు లభించిం ది.ఈ అవార్డును ఆయన ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అం దుకున్నారు.

# బుల్లెట్ ప్రూఫ్ గా దూసుకుపోతున్న...





- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆకస్మిక తనిఖీలు..
- అభివృద్ధిపై అవినీతి చీడపురుగులు వాళోద్దు...
- జిల్లా యంత్రాంగం కదలికలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తా...
- ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే....
- నియోజక వర్గాన్ని విద్యా,వైద్య రంగంలో ముందుంచుతా...
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారు...
- నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్....

**కొల్చారం,డిసెంబర్16(సూర్య రేఖ):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా పూర్తిగా భ్రష్టుపట్టించారని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆరోపించారు.సోమవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ లోని మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులతో తరగతుల ప్రారంభం కావాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించారు.ఆయన వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ఉన్నారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మెడికల్ కళాశాలకు కేవలం కొబ్బరికాయలతో సరిపెట్టారని ఆయన ఎద్దేవా చేశారు.అంతే కాకుండా నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమి లేదని ఆయన పేర్కొన్నారు.విద్యా,వైద్య రంగంలో మెదక్ ను ముందుంచుతానని,మెదక్ నియోజక వర్గాన్ని దశల వారీగా అభివృద్ధి పర్చడమే కాకుండా విద్యా, వైద్య రంగంలో మెదక్ ను ముందుస్థానంలో ఉంచుతానని అన్నారు.సోమవారం మెడికల్ కళాశాలలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దాయర లింగం,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్,ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ గౌడ్,రాగి అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్,గాడి రమేశ్, ఉమర్, శంకర్, రమేశ్ గౌడ్,లింగోజి, దేవుల, సాదిక్,ఎస్.డి. క్రిష్ణ,బాని, మాయ శ్రీను,సూఫిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో ప్రతిభ కనబరచిన కవి అశోక్ కుమార్



**తుర్కయంజాల్,డిసెంబర్16(సూర్యరేఖ)** తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో హైదరాబాద్ కు చెందిన అశోక్ కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచారు.ఆ సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి కవితల పోటీ నిర్వహించారు. ఓ 'నాగరికతా' నీ ప్రయాణం ఎటువైపు ' అనే అంశంపై కవితలు స్వీకరించగా, సమాజానికి మార్గదర్శి నాగరికత కావాలి శీర్షికన అశోక్ కుమార్ రాసిన కవిత జాతీయ స్థాయిలో విజేతగా నిలిచింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జాతీయ సాహిత్య సంబరాల్లో భాగంగా పోటీల ఫలితాలు ప్రకటించడంతో పాటు బహుమతి ప్రదానోత్సవం జరిగింది.తెలుగు వెలుగు సాహిత్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పైడి నవనీత రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్ఓ రఘురమణ రాజు,ఇతర అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కవితా పురస్కారాలకు ఎంపికైన వారిని ముఖ్య అతిథులు,తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు పి.ఆర్.ఎస్.ఎస్ ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, సలహాదారు కిలపర్తి దాలినాయుడు, న్యాయ నిర్ణేతలు గౌరవరాజు సతీష్ కుమార్,గంటా మనోహర్ రెడ్డి,సహస్ర సినిమా గేయ రచయిత,బుల్లితెర సీరియల్ పాటల రచయిత మౌన శ్రీ మల్లిక్,ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి , నంది అవార్డు గ్రహీత,సాధనాల వెంకట స్వామి నాయుడ, చొప్పదండి రాధా,బహుమతులు అందజేశారు. విశాఖపట్నం హైదరాబాద్, మహారాష్ట్ర, పాండిచ్చేరి, యానాం ప్రాంతాల నుండి పలువురు రచయితలు, కవులు ఈ మహా కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాల ప్రతిభ, యువతకు' సమాజ సేవా పురస్కారాలు' అందజేశారు. జ్యోతి ప్రజ్వలన,ప్రార్థనా గీతంతో ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ జాతీయ సాహిత్య సంబరాల పండగ రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగింది. బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మగారి దివ్య ప్రవచనం, ఆశీస్సులు అందించారు. కవితల పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్, తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక కార్యవర్గానికి,విచ్చేసిన ముఖ్య అతిథులకు, కవులకు, కళాకారులకు,అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# త్వరలో విడుదలకు సిద్ధమవుతోన్న గ్రీన్ ఎనర్జీ పాలసీ ముసాయిదా

**టిఎస్పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ,**



**హైదరాబాద్ :** ఎంఎస్ఎంఇ లు పెద్ద కంపెనీలతో సమానంగా ప్రభుత్వం నుండి ప్రయోజనం పొందాలని తెలంగాణ ప్రభుత్వం ఇంధన శాఖ, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా అన్నారు.హెచ్ఐసిసి లో ఎంఎస్ఎంఇ క్లీన్ ఎనర్జీపై నిర్వహించిన అంతర్జాతీయ సమావేశం ముగింపు సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భవిష్యత్తులో బ్యాంకుల నుంచి రుణాలు పొందాలంటే బ్యాలెన్స్ షీట్లు, ఈఎస్జీ నివేదికలు అవసరమని నిపుణులు తెలిపారు.భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ మద్దతు తో తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఈఐఅఐ) యొక్క ఎనర్జీ కమిటీ క్లీన్ ఎనర్జీపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. శనివారం మాదాపూర్‌లోని హెచ్ఐసిసిలో ఉద్గారాల రహిత వృద్ధి మరియు సమర్థవంతమైన పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించడానికి ఓఓఇల కోసం ఇది నిర్వహించబడింది. ఈ సమావేషం శనివారం లేటు సాయంత్రం ముగిసిందితెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఈ వేడుక ముగింపు కార్యక్రమం లో ప్రసంగిస్తూ రాష్ట్రం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న గ్రీన్ ఎనర్జీ పాలసీ సిద్ధమవుతోం దని, త్వరలో ప్రారంభించేందుకు సిద్ధమవుతుందని అన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ పరంగా తెలంగాణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ సామర్థ్యం అద్వితీయం. ఇది భూపరివేష్టిత రాష్ట్రం. ఇది నిర్దిష్ట ప్రయోజనాలు మరియు సవాళ్లను కలిగి ఉంది. భారతదేశంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఇదే. విద్యుత్ నుండి గ్రీన్ ఎనర్జీకి మారడం కూడా సవాలుగా మారడానికి ఇదే కారణం అని ఆయన అన్నారు.ఆయన ఒక స్టార్టప్ ద్వారా తీసుకువచ్చిన ంఎ-ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను ఆవిష్కరించారు. ఇది క్రియాశీల అంతర్దృష్టులను అందిస్తుంది మరియు శక్తిని ఆదా చేయడానికి మరియు విద్యుత్ బిల్లులను తగ్గించడానికి వినియోగదారులను శక్తివంతం చేస్తుంది. భారతదేశం నలుమూలల నుండి 400 మందికి పైగా ప్రతినిధులు ఈ రోజు సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సదస్సు జర్మనీ, థాయ్‌లాండ్, శ్రీలంక నుండి అంతర్జాతీయ వక్తలను కూడా ఆకర్షించింది. 10 కంటే ఎక్కువ దేశాల నుండి అనేక మంది ప్రతినిధులు అదే కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి వచ్చారుఓఓఇలు తప్పనిసరిగా పెద్ద కంపనీలకు సమానంగా ప్రభుత్వం నుండి మద్దతు మరియు ప్రయోజనాలను పొందాలని తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన మెదక్ జిల్లా బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్



**శివంపేట్:డిసెంబర్16(సూర్యరేఖ)** మెదక్ జిల్లా బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.జనగణలో కులగణన చేర్చాలంటూ మెదక్ జిల్లాలో వ్యక్తిగతులపై లోతుగా అధ్యయనం చేస్తూ మేమెంతో మాకంత నినాదంపై జన గణలో కులగన జరపాలని నినాదంపై నిరంతరం శ్రమిస్తున్నటువంటి బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,హిందూ మహాసభ బిసి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్,రజక సంఘం అధ్యక్షులు బిసి నాయకులు సూరారం స్వామి,గౌడ సంఘం అధ్యక్షుడు శంభుని రాజ్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కొంతాన్ పల్లిలో గైనిబైటి ప్రవీణ్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



**కొల్చారం,డిసెంబర్16(సూర్య రేఖ)** హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి మహాపడి పూజ కొంతాన్ పల్లిలో గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ అయ్యప్ప స్వామి 18 మెట్లకు మహా పడిపూజ అభిషేకం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ..అయ్యప్ప పూజా సాంప్రదాయం కొంతాన్ పల్లిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు.కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్రా స్థలాలలో ప్రధానమైందని అన్నారు.శబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారనీ తెలిపారు. కేరళలోనే కుళతుపుళలో అయ్యప్ప ను బాలుని రూపంలో కొలుస్తారన్నారు.అచ్చన్ కోవిల్లో పుష్కల,పూర్ణ అనే దేవేరుల సమేతుడైన అయ్యప్పను పూజిస్తారనీ తెలిపారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధికి భక్తులు దర్శనార్థులై వెళుతుంటామని తెలిపారు.శ్రీ విఘ్నేశ్వర అదంగ పూజ,శ్రీ విఘ్నేశ్వర అష్టోత్తర శతనామావళి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అష్టపూజ,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అష్టోత్తర శతనామావళి,శ్రీ అయ్యప్ప స్వామి అష్ట పూజ,శ్రీ అయ్యప్ప స్వామి అష్టోత్తర శతనమావళి,శ్రీ అయ్యప్ప స్వామి శరను ఘోష వినిపిస్తుందని తెలిపారు.హరిహరసుతుడు అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులు నెయ్యాభిషేకం క్రతువును విశిష్టమైందిగా భావిస్తారని తెలిపారు.ఇరుముడిలో తీసుకెళ్లే నేతితో స్వామికి అభిషేకం నిర్వహిస్తారని అన్నారు.అయ్యప్ప మాలను ధరించి దీక్ష చేసే భక్తులు నిత్యం స్వామినామ స్మరణతోనే జీవిస్తారని తెలిపారు.శరణఘోషలు,భజనలతో స్వామిని పూజిస్తూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేస్తారనీ,అయితే అయ్యప్ప స్వామిని నెయ్యాభిషేక ప్రియుడని,కర్పూర ప్రియుడని,గందాభిషేక ప్రియుడిని,విభూది అభిషేక ప్రియుడు,చక్కర అభిషేక ప్రియుడంటారనీ తెలిపారు.శబరిమలలో నెయ్యాభిషేకానికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు.ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కి స్వామి దర్శనం చేసుకున్న భక్తులు తర్వాత జరిగే నెయ్యాభిషేకంలో పాల్గొంటారని వివరించారు.అందుకే దీక్షచేసిన భక్తులు శబరిగిరీశుడి దర్శనానికి వెళ్లే ముందు ఇరుముడి ధరిస్తారనీ తెలిపారు.ఈ ఇరుముడిలో నెయ్యితో నింపిన కొబ్బరికాయ,కొబ్బరికాయలోని నీటిని తీసి,ఆవు నేతిని నింపుతారని తెలిపారు.దీక్షచేసిన భక్తులు ఎంతో పవిత్రంగా టెంకాయను ఇరుముడిలో కట్టి శబరిమలకు చేరుకుంటారనీ సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,రేణుక,కైలాష్ రామచంద్రం గుప్త,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్,సరస్వతి,గైనిభైటి ఆంజనేయులు గౌడ్,మనీష తోపాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## డీఈడీ.. డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం పరీక్షలు

**సిద్దిపేట ప్రభుత్వ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట కేంద్రంలో ఉన్నందున**

**163 బి ఎన్ ఎస్ ఎస్ 2023..144 సెక్షన్**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**


**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 18-12-2024 నుండి 24-12-2024 వరకు డిఈడి డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం, పరీక్షలు సిద్దిపేట ప్రభుత్వ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట కేంద్రంలో పరీక్షలు ఉన్నందున పరీక్ష కేంద్రం వద్ద బి ఎన్ ఎస్ ఎస్ 163/144 సెక్షన్ విదించనైనది, 18-12-2024 నుండి 24-12-2024 వరకు ఉదయం 600 నుండి సాయంత్రం 4:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్ష కేంద్రం నుండి సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, మరియు పరీక్షలకు భద్రతా ఏర్పాటు చేశాము, పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

సూర్య



## బిజినెస్

### 15,547 కోట్ల యుపిఐ లావాదేవీలు



న్యూఢిల్లీ : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ), ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు రూ.223 లక్షల కోట్ల విలువ గల 15,547 కోట్ల లావాదేవీలను పూర్తి చేసినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం వెల్లడించింది. భారత్‌కు సంబంధించిన డిజిటల్ చెల్లింపుల విప్లవం ఇతర దేశాలకు కూడా వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం యుపిఐ యుఎఇ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి కీలక మార్కెట్లలో పనిచేస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ద్వారా 2016లో ప్రారంభమైన యుపిఐ, ఒక మొబైల్ అప్లికేషన్‌తో బహుళ బ్యాంకు ఖాతాలను ఏకీకృతం చేయడం ద్వారా దేశానికి సంబంధించిన చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది. ఈ సిస్టం ద్వారా ఇబ్బందులు లేకుండా నిధుల బదిలీ, వ్యాపారులకు చెల్లింపులు, పీర్-టు-పీర్ లావాదేవీలను అనుమతినిస్తుంది. 2024, అక్టోబర్‌లో యుపిఐ (1,658 కోట్ల ఆర్థిక లావాదేవీలతో) రూ.23.49 లక్షల కోట్ల విలువ గల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. 632 బ్యాంకులు యుపిఐ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం కలిగి ఉన్నాయి.

### గోల్డ్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్.. తగ్గిన బంగారం ధర



దేశ వ్యాప్తంగా బంగారం వెండి ధరలు పెరుగుతూ, తగ్గుతూ ఉంటాయి. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు కూడా ఇదే బాటలో పయణిస్తున్నాయి. మొన్నటి వరకు పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు, క్రమంగా తగ్గుతున్నాయి. ఈ రోజు ఉదయం దేశ వ్యాప్తంగా నమోదైన రేట్లు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. గోల్డ్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్ వచ్చింది. కొంతకాలంగా పెరుగుతూ షాకిస్తోన్న బంగారం ధరలు, ఎట్టకేలకు దిగివస్తున్నాయి. దీంతో బంగారం కొనేందుకు సరైన సమయం ఇదే నంటున్నారు నిపుణులు. గత రెండు రోజులుగా బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఇవాళ సోమవారం రూ. 10 మేరకు బంగారం ధర తగ్గింది. దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,540గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78,030గా నమోదైంది. ఇక కోల్‌కతాతో పాటు చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,390గా నమోదవ్వగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,880గా ఉంది. మరోవైపు వెండి కూడా బంగారం బాటలో నడుస్తోంది. గత రెండు రోజులుగా వెండి రేట్లు రూ. 4100 మేరకు తగ్గాయి. హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ. 99,990లుగా నమోదవ్వగా.. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కేజీ వెండి ధర రూ. 92,400లుగా కొనసాగుతోంది.

# పేరుకే మూడు చక్రాల బుల్లి కారు

## కానీ ఫీచర్లు తెలిస్తే మాత్రం దిమ్మతిరగాల్సిందే!



మరికొద్ది రోజుల్లోనే మూడు చక్రాలు కలిగిన బుల్లి ఎలక్ట్రిక్ కారు మార్కెట్లోకి విడుదల కానుంది. కారు చిన్నదే అయినప్పటికీ ఫీచర్లు మాత్రం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఎక్కువ శాతం సామాన్య అలాగే మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ మధ్యతరగతి కుటుంబాలలోని వ్యక్తులు ఎక్కువ శాతం మోటార్ సైకిల్స్ ని వినియోగిస్తూ ఉంటారు. కారు కొనుగోలు చేసే అంత స్తోమత ఉండదు. కొంతమంది చిన్న చిన్నగా డబ్బులు పొదుపు చేసుకొని బడ్జెట్ ధరలో ఉండే కార్లను కొనుగోలు చేయాలని చూస్తూ ఉంటారు. ఇలా కార్లను కొనుగోలు చేయలేని వారు బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది.

స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చట. ఈ కారు చూడడానికి చిన్నగా మూడు చక్రాలతో ఉన్నప్పటికీ ఈ కారు ఫీచర్లు మాత్రం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. కాగా స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే దాదాపుగా 200 కిలో మీటర్ల రేంజ్ ని అందిస్తుందట. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ వంటి ఫీచర్స్ యూజర్స్ ని బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ బుల్లి ఎలక్ట్రిక్ కారు పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్ లోకి విడుదల కాలేదు. దీనికి తుది మెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్ లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు. మరి ఈ కారును మార్కెట్లోకి వచ్చిన తర్వాత వినియోగదారులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి మరి.

# పెట్రోలు ధరల టెన్షన్‌కు ఇక టాటా



కొత్త కారును కొనుగోలు చేయాలనే కోరిక చాలామందికి ఉంటుంది. అయితే పెరుగుతున్న పెట్రోలు ధరలు వారిని వెనక్కులాగుతూ ఉంటాయి. వాటి కారణంగా కారును సక్రమంగా నిర్వహించలేమేమోననే భయం వెంటాడుతుంది. ఇలాంటి వారందరి కోసం సీఎన్ జీ కార్లు అందుబాటులోకి వచ్చాయి. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ)తో ఇవి నడుస్తాయి. పెట్రోలుతో పోల్చితే సీఎన్జీ ధర తక్కువగా ఉంటుంది. అత్యవసర సమయంలో పెట్రోలుతో కూడా నడిచేలా వీటిని రూపొందించారు. ఈ నేపథ్యంలో రూ.8 లక్షల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల బెస్ట్ సీఎన్జీ కార్లు ఇవే. టాటా పంచ్ లోని బేస్ మోడల్ పెట్రోలు కారు ధర రూ.6.12 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. దీనిలో రెండు సీఎన్జీ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. సీఎన్జీ బేస్ ప్యూర్ వేరియంట్ రూ.7.22 లక్షలు, అడ్వెంచర్ సీఎన్జీ వేరియంట్ రూ.7.94 లక్షలు పలుకుతుంది. టాటా పంచ్ సీఎన్జీ కారు 6000 ఆర్పీఎం వద్ద 72.4 బీహెచ్పీ, 3250 ఆర్పీఎం వద్ద 103 ఎన్ఎం టార్కును విడుదల చేస్తుంది. 3.5 అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, నాలుగు స్పీకర్ల ఆడియో సెటప్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ 1.2 ఎంటీ డ్యూయల్ సీఎన్జీ మాగ్నా వేరియంట్ రూ.7.75 లక్షలకు అందుబాటులో ఉంది. ఇది 6000 ఆర్పీఎం వద్ద 68 బీహెచ్పీ, 4000 ఆర్పీఎం వద్ద 95.1 ఎన్ఎం టార్కును విడుదల చేస్తుంది. 3.5 అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, యూఎస్బీ టైప్ సీ ఫాస్ట్ చార్జర్, అడ్జెస్టబుల్ డ్రైవర్ సీటు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మాన్యువల్ తో కూడిన బేస్ పెట్రోలు వేరియంట్ రూ.5.92 లక్షలకు అందుబాటులో ఉంది. మారుతీ సుజకీ సెలెరియో వీఎక్స్ఐ సీఎన్జీ వేరియంట్ రూ.6.73 లక్షలకు (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. దీనిలో 1.0 లీటర్ కే సిరీస్ సీఎన్ జీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 5300 ఆర్పీఎం వద్ద 55.9 బీహెచ్పీ, 3400 ఆర్పీఎం వద్ద 82.1 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. డ్యూయల్ ఎయిర్ బ్యాగులు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ తదితర ప్రత్యేతకలు ఉన్నాయి. దీనిలోని పెట్రోలు వేరియంట్ రూ.5.36 లక్షలు పలుకుతోంది. టాటా ఆల్ట్రోజ్ బేస్ పెట్రోలు కారు వేరియంట్ రూ.6.49 లక్షలు, బేస్ సీఎన్ జీ వేరియంట్ రూ.7.44 లక్షలకు అందుబాటులో ఉంది. సీఎన్ జీ కారును ఎనిమిది రకాల వేరియంట్లలో తీసుకువచ్చారు.

# ఆస్ట్రేలియాదే పైచేయి..

## స్పోర్ట్స్

### ఇండియా 51/4



బ్రిస్బేన్: బ్రిస్బేన్‌లో జరుగుతున్న మూడవ టెస్టులో మూడవ రోజు ఆస్ట్రేలియా పై చేయి సాధించింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో తొలుత 445కు ఆలౌటైన ఆస్ట్రేలియా.. ఆ తర్వాత ఇండియన్ టాప్ ఆర్డర్‌ను ఇబ్బందిపెట్టింది. వర్షం వల్ల ఆట నిలిచిపోయే సమయానికి ఇండియా నాలుగు వికెట్లు కోల్పోయి 51 రన్స్ చేసింది. ఆసీస్ పేస్ అటాక్ ముందు.. భారత బ్యాటర్లు చేతులెత్తేశారు. జైస్వాల్ 4, గిల్ 1, కోహ్లీ 3, పంత్ 9 రన్స్ చేశారు. అంతకముందు ఆస్ట్రేలియా ఇవాళ ఉదయం 40 రన్స్ జోడించి 445 రన్స్‌కు ఆల్ అవుట్ అయ్యింది. భారత బౌలర్లలో బుమ్రా అద్భుతంగా బౌల్ చేశాడు. 76 రన్స్ ఇచ్చి అతను ఆరు వికెట్లు తీసుకున్నాడు. ఆసీస్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 88 బంతుల్లో 70 రన్స్ చేశాడు. ఆసీస్ బ్యాటర్లలో స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్.. సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. రెండో సెషన్‌లో వర్షం రావడంతో ఆట నిలిచిపోయింది. మళ్లీ టీ బ్రేక్ తర్వాత కేవలం 17 బంతులే ఆడిన తర్వాత వర్షం వచ్చింది. లైట్ కూడా డిమ్‌గా ఉండడంతో.. ఆటను రద్దు చేశారు. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ ఒక్కడే స్థిరంగా ఆడాడు. ఆస్ట్రేలియా పేస్ అటాక్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. మిగితా టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఎవరూ క్రీజ్‌లో నిలదొక్కుకోలేకపోయారు. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ వేగం ముందు భారత బ్యాటర్లు తేలిపోయారు. మేటి బ్యాటర్ కోహ్లీ కూడా ఈజీగా చిక్కేశాడు. భారత్ ఇంకా 394 పరుగులు వెనుకబడి ఉన్నది.

### మళ్లీ అదే తప్పు చేసిన కోహ్లీ.. బ్రిస్బేన్‌లోనూ అదే రీతిలో ఔట్



బ్రిస్బేన్: దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. బ్యాటింగ్ ఇబ్బందులతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. పెర్త్‌లో సెంచరీ చేసిన అతను.. బ్రిస్బేన్‌లో జరుగుతున్న మూడవ టెస్టు మూడవ రోజు కేవలం 3 రన్స్‌కే ఔటయ్యాడు. కోహ్లీ తన ఆటతీరును మార్చుకోలేకపోతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఆస్ట్రేలియా టూర్‌లో అతని బ్యాటింగ్ కష్టాలు కొనసాగుతున్నాయి. ఆఫ్ సైడ్ బంతిని డ్రైవ్ చేయబోయి.. మరోసారి అతను కీపర్‌కు చిక్కాడు. ఆస్ట్రేలియా పిచ్‌లపై ఇలా కోహ్లీ ఔట్ కావడం కామన్‌గా మారింది. ఆసీస్ పేస్ బౌలర్లు తమ లెన్త్, బౌన్స్‌తో కోహ్లీని కన్ఫ్యూజ్ చేస్తున్నారు. దీంతో అతను ఈజీగా తన వికెట్‌ను సమర్పించుకుంటున్నాడు. ఇవాళ కూడా ఆఫ్ స్టంప్‌కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడబోయి కోహ్లీ ఔటయ్యాడు. జోష్ హేజిల్‌వుడ్ వేసిన వైడ్ డెలివరీని కొట్టబోయి దొరికిపోయాడు. కీపర్ అలెక్స్ క్యారీ ఈజీగా ఆ క్యాచ్ పట్టేశాడు. విరాట్ ఆడుతున్న తీరుపై అభిమానలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ వెళు _న్న బంతుల్ని ఎందుకు కోహ్లీ ఆడుతున్నాని ప్రశ్నించారు. కోహ్లీ కెరీర్ ఇటీవల ఒడిదిడుకులకు లోనైంది. ఈ మధ్య భారీ ఇన్నింగ్స్ ఆడిన సందర్భాలు కూడా తక్కువయ్యాయి. దూరంగా వెళ్తున్న బంతిని కొట్టబోయి.. కోహ్లీ ఔటైన విధానం అతనిలో ఉన్న ఆందోళనను స్పష్టం చేస్తున్నది. క్రీజ్‌లో ఎక్కువ సేపు గడపలేకపోతున్న కోహ్లీపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడుస్తోంది. ఇంటర్నెట్ యూజర్లు రకరకాల కామెంట్లతో చెలరేగిపోతున్నారు.

### ఎంపీ రాఘవ్ చద్దా బౌలింగ్‌లో.. సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన అనురాగ్ ఠాకూర్





న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన ఎంపీలు.. ఆదివారం క్రికెట్ మ్యాచ్ ఆడాడు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఆ మ్యాచ్ జరిగింది. 2025 నాటికి టీబీ విముక్తి భారత్ లక్ష్యంతో ఆ మ్యాచ్‌ను నిర్వహించారు. 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లోక్‌సభ స్పీకర్ లెవన్ జట్టు భారీ స్కోర్ చేసింది. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ 111 రన్స్ స్కోర్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆ జట్టు 73 రన్స్ తేడాతో నెగ్గింది. అయితే అనురాగ్ ఠాకూర్ సిక్సర్‌తో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. రాఘవ్ చద్దా బౌలింగ్‌లో అతను సిక్సర్ కొట్టి వంద మైలురాయి అందుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. కెప్టెన్ అనురాగ్ ఠాకూర్ 59 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. లోక్‌సభ స్పీకర్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసిన 250 రన్స్ స్కోర్ చేసింది. అయితే చైర్మెన్ లెవన్ జట్టు ఆ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. ఆ జట్టు కేవలం 178 రన్స్ మాత్రమే చేసింది. దాంట్లో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ అత్యధికంగా 74 రన్స్ చేశాడు. అనురాగ్ ఠాకూర్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# సీమ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా



కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్ గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్ట్స్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హోంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్. మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

# కిరాటగా మోహన్ లాల్

## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్




ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప  దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట  అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

# ట్రెండింగ్‌లో నాని నయా లుక్

## ఇంతకీ ఏ సినిమా కోసమో..?

ఈ ఏడాది సరిపోదా శనివారం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ఈ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి హిట్ 3  శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని ఓదెల2లో కూడా నటిస్తుండగా.. ఈ చిత్రం ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతుంది. ఇదిలా ఉంటే తాజాగా నాని కొత్త లుక్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వైట్ బ్లేజర్‌లో సాల్ట్ పెప్పర్ లాంగ్ హెయిర్ లుక్‌లో కనిపిస్తున్న లుక్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇంతకీ ఈ అవతారం ఏ సినిమా కోసమనే కదా మీ డౌటు. నాని హిట్ 3 కశ్మీర్ షెడ్యూల్ కోసం ఇలా మారిపోయాడని ఇన్‌సైడ్ టాక్. తాజా లుక్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతున్న చిత్రాన్ని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో నాని హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో





# ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్.. లైలాగా విశ్వక్‌సేన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి  లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపించబోతుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రాన్ని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటున్నారు. ఈ చిత్రంలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీకి తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటివరకు మాస్ రోల్స్‌లో అలరించిన విశ్వక్‌సేన్ ఈ సారి లేడీ గేటప్‌లో ఎలాంటి వినోదం అందించబోతున్నాడన్నది సస్పెన్స్ నెలకొంది.

# సినిమా షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం!

అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,